ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
CELEBRATING 11TH YEAR ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 40 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 17 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :40 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 17 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం...
# ఏపీకి అండగా ఉంటాం

- కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ
- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో శరవేగంగా అభివృద్ధి అని వెల్లడి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ

వివరాలు 2లో..


## ప్రగతి వేగం పెంచడంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు

- కర్నూలు సభలో ప్రధాని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి పెట్టుబడుల వెల్లువన్న ముఖ్యమంత్రి
- జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేల ఆదా అని వెల్లడి
- కేంద్రం సహకారంతోనే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయన్న సీఎం
- త్వరలోనే రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ

## బొబ్బర్లంక- రావులపాలెం రోడ్డులో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్

- ఫిర్యాదులు పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం
- అక్రమాలకు వెన్నుదన్నుగా మారిన పంచాయతీ యంత్రాంగం




**ఆత్రేయపురం, పెన్ పవర్ అక్టోబర్ 16**కోనసీమ జిల్లా బొబ్బర్లంక - రావులపాలెం రహదారిపై అక్రమ నిర్మాణాలు, బ్రాందీ షాపులు విస్తరించి పోతున్నా అధికారులు కళ్ళుమూసుకుని చూడడం భక్తుల్లో తీవ్ర అసహనానికి కారణమైంది. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతీ రోజూ వెళ్ళే భక్తులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతుండగా, రహదారి రెండు వైపులా పెరిగిపోతున్న నిర్మాణాలు రవాణాకు అడ్డంకిగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో పలుమార్లు ప్రజలు, భక్తులు సంబంధిత శాఖలకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అక్రమాలు మరింత బలపడ్డాయని స్థానికులు మండిపడ్డారు.కోనసీమ నీటిపారుదల ప్రాజెక్టు వైస్ చైర్మన్ కరుటూరి నరసింహరావు మాట్లాడుతూ ు ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారుల నుంచి స్పందన లేకపోవడం దారుణం. రహదారిపై నడుస్తున్న బ్రాందీ షాపులు భక్తుల ఆధ్యాత్మికతను అవమానపరుస్తున్నాయి. వెంటనే ఈ షాపులను మూసివేయకపోతే భక్తులతో కలిసి తీవ్రంగా ఆందోళన చేపడతాం అని హెచ్చరించారు.భక్తుల సౌకర్యార్థం ఈ మార్గాన్ని పరిశుభ్రంగా, నిర్బంధరహితంగా ఉంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

## గుజరాత్ రాజకీయాల్లో కీలక పరిణామం..
## సీఎం తప్ప మంత్రులు మొత్తం రాజీనామా

- ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా తప్పుకున్న మంత్రులు
- నేడు మధ్యాహ్నం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ
- పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా రాజీనామా


వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రులందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు మార్గం సుగమం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## నవంబర్ 14న కోర్టుకు రండి..
## దగ్గుబాటి హీరోలకు న్యాయస్థానం ఆదేశం

- హొటల్ కూల్చివేత కేసులో దగ్గుబాటి ఫ్యామిలీకి చిక్కులు
- వెంకటేశ్, రానా, సురేశ్ బాబు, అభిరామ్‌పై కేసు నమోదు
- నవంబర్ 14న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- పర్సనల్ బాండ్ సమర్పించాలని సూచించిన నాంపల్లి కోర్టు
- కోర్టు ఆదేశాలను ధిక్కరించారన్న ఆరోపణలపై విచారణ



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటులు దగ్గుబాటి వెంకటేశ్, రానాలతో పాటు నిర్మాత సురేశ్ బాబు, అభిరామ్‌లకు నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌నగర్‌లోని ఓ హొటల్ కూల్చివేతకు సంబంధించిన కేసులో

వివరాలు 2లో..

## ప్రభుత్వ కొనసాగింపుతో
## ఏపీ నెంబర్ వన్ కావడం గ్యారంటీ

- ఏపీపై ప్రధానికి అపారమైన ప్రేమ.. అడిగినవన్నీ ఇస్తున్నారన్న లోకేశ్
- నన్నూరులో "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ
- ప్రధాని మోదీపై నారా లోకేశ్ ప్రశంసలు



పెన్ పవర్ డెస్క్:స్థిరమైన ప్రభుత్వం కొనసాగితేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని, ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం వల్లే భారతదేశం ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్,

వివరాలు 2లో..

## మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు



- ప్రధాని మోదీపై పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం
- ఫలితం ఆశించని కర్మయోగి మోదీ అని కితాబు
- కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష

పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. కర్నూలు శివారు నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని

వివరాలు 2లో..

## యుద్ధానికి ముందే సేనాని పారిపోయాడు
## ప్రశాంత్ కిశోర్ పై బీజేపీ సెటైర్లు




- బీహార్ ఎన్నికల బరి నుంచి తప్పుకున్న ప్రశాంత్ కిశోర్
- సేనాని పారిపోయాడు... సైన్యం పరిస్థితి ఏమిటన్న అనురాగ్ ఠాకూర్
- పీకే తెలివైన వ్యాపారవేత్త అన్న పూనావాలా

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ (పీకే) ప్రకటించడం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్... స్వపక్షంలో విపక్షం

పవన్ కల్యాణ్.. హీరోగా..ఓ పొలిటీషియన్‌గా ఈ పేరే ఓ బ్రాండ్. పార్టీ పెట్టి పదేళ్లు పోరాడిన పవన్..అప్పట్లో వైసీపీ ప్రభుత్వ తీరుపై ఓ రేంజ్‌లో మండిపడేవారు. ఎప్పటికప్పుడు సమస్యలను ఎక్స్‌పోజ్ చేస్తూ..ప్రశ్నించే గళంగా ప్రజల మన్ననలను పొందారు పవర్ స్టార్. ఇప్పుడాయన ఫ్యూర్ పొలిటిషయన్. అయినా సరే తానేం మారలేదంటున్నారు పవన్. ఎప్పుడూ ప్రజల పక్షామే..జనం సమస్యే తన ఎజెండా అన్నట్లుగా కూటమి ప్రభుత్వంలో అపోజిషన్ పాత్ర పోషిస్తున్నారుఏ చిన్న అంశమైన విపక్ష వైసీపీ కంటే పవన్ స్పందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడికి వెళ్లినా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పవన్..వాటి పరిష్కారంపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెడుతున్నారు. లేటెస్ట్‌గా కాకినాడ జిల్లాలో సముద్ర కాలుష్యంపై క్షేత్రస్థాయి పర్యటన చేసిన పవన్..పీసీబీ అధికారులతో సమీక్షించి కాలుష్యం నివారణకు పకడ్బందీ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు టైమ్ బాండ్ ఫిక్స్ చేసుకున్నారు. సమస్యలను పరిష్కరించలేని నాడు రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారి తీశారు.ఇక మంత్రివర్గ సమావేశంలో లులు గ్రూప్ విషయంలో ఏకంగా ప్రశ్నల వర్షమే కురిపించారు పవన్. లులు గ్రూప్ పెట్టే కండిషన్లతో ఏపీకి వచ్చే పెట్టుబడులు ఎన్ని.? ఇచ్చే ఉపాధి ఎంత అనే అంశాలపై ఆయన అధికారులను ప్రశ్నిలు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేశారట. ఎంతో విలువైన భూముల ఇస్తే ఆ పరిశ్రమలు ద్వారా స్థానికులకు వచ్చే లబ్ది ఎంత అనేదానిపై పవన్ వాయిస్ రేజ్ చేశారట. ఇక ఉచిత పథకాలు ఎవరికి.? ఎందుకు? అనే కోణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.ఏపీలో యువత ఉచితాలు, సంక్షేమ పథకాలు అడగడం లేదు..25 సంవత్సరాల భవితను కోరుకుంటున్నారని పవన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే రాష్ట్ర సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న పవన్..ఉచిత పథకాలు ఎవరూ కోరుకోవడం లేదని చెప్పడం విమర్శలకు దారితీసింది. అయితే తన అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేయడం పవన్ నైజం. అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకినాడ రేషన్ బియ్యం ఇష్యూలో సీజ్ ది షిప్ అని అందరి దృష్టిని ఆకర్షించారు.పవన్ వ్యాఖ్యలు కూటమిలో అసంతృప్తి రాగం అన్నట్లుగానే బయటికి కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ రూటెప్పుడు సెపరేటు. ఆయనకు వామపక్ష భావజాలం అంటే ఇష్టం. చేగువేరా సిద్ధాంతాలను తన ప్రసంగాల్లో ప్రస్తావిస్తూ..నిత్యం ప్రశ్నించే గళంగా ఉండేందుకు ఇష్టం పడతారు. ఇప్పుడు అధికారంలో ఉన్నా..కొన్ని విషయాల్లో ప్రజా కోణంలో..ఓపెన్‌గానే తన అభిప్రాయాన్ని చెప్పేస్తున్నారు. సేనాని కామెంట్స్‌ను వైసీపీ అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోంది. అధికారంలో ఉండి..పైగా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతూ..పవన్ ఫ్యూచర్ బేస్డ్‌గానే వాయిస్ రేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రేపటి రోజున ఏదైనా ఇష్యూపై చర్చ జరిగినప్పుడు తాను అప్పుడే వ్యతిరేకించానని చెప్పుకునేందుకు..పైగా ప్రభుత్వంలో ఉన్నా తాను మౌనంగా లేనని చెప్పేందుకే ఎప్పటికప్పుడు తన ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట.ప్రభుత్వాన్ని మేలుకొలిపేలా..పవన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారనే చర్చకు జరుగుతోంది. ప్రభుత్వం తరపున బాధ్యతాయుతమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎం హోదాలోనే రెస్పాండ్ అవుతున్నారే తప్ప..కూటమిలో అసంతృప్తి అనో..మరో రకంగానే డైవర్ట్ చేయాల్సిన అవసరం లేదంటున్నాయి జనసేన వర్గాలు. ఏదేమైనా పవన్ ప్రశ్నించే గళంగానే ఉంటుండటం ఆసక్తిరేపుతోంది.

# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం.. ఏపీకి అండగా ఉంటాం

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

**రూ.13,429 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన, చేపట్టనున్న రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో కనెక్టివిటీని బలోపేతం చేస్తాయని, పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**చంద్రబాబు, పవన్‌లపై ప్రశంసల వర్షం**

రాష్ట్ర నాయకత్వంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం కూడా ఉంది. వీరి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతోంది" అని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగులో "సోదర సోదరీమణులకు నమస్కారం" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, అహోబిళం, మహానంది, మంత్రాలయం స్వాముల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు తెలిపారు. తన జన్మస్థలమైన గుజరాత్‌లోని సోమనాథుడిని, కాశీ విశ్వనాథుడిని, శ్రీశైలం మల్లికార్జున స్వామిని స్మరించుకున్నారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు**

ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తుండటంతో అభివృద్ధి వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "గత 16 నెలల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగా ఏపీ అనూహ్య ప్రగతి సాధిస్తోంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా మారాలన్న లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు కీలక సహకారం అందిస్తోంది. 21వ శతాబ్దం 140 కోట్ల భారతీయులది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలే ప్రాధాన్యంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశారు.

**రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యమని ప్రధాని నొక్కిచెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓర్వకల్లు, కొప్పర్తిలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్లు రాయలసీమ రూపురేఖలను మారుస్తాయని, ఇక్కడ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

**పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ**

ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. "అమెరికా వెలుపల తమ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతున్నట్లు గూగుల్ సీఈఓ స్వయంగా చెప్పారు. విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్, సబ్-సీ కేబుల్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ సబ్-సీ కేబుల్ వ్యవస్థకు విశాఖ గేట్‌వేగా మారనుంది" అని మోదీ తెలిపారు.

**ఇంధన రంగంలో ఏపీ కీలక పాత్ర**

దేశ ఇంధన భద్రతలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. గతంలో దేశంలో విద్యుత్ సంక్షోభాలు ఉండేవని, ఇప్పుడు తమ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోందని అన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగిందని, ప్రతి ఇంటికి, పరిశ్రమకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. చిత్తూరు ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ రోజుకు 20 వేల సిలిండర్లు నింపే సామర్థ్యంతో పనిచేస్తోందని, సహజవాయువు పైప్‌లైన్‌తో 15 లక్షల ఇళ్లకు గ్యాస్ సరఫరా అవుతుందని వివరించారు.

# ప్రగతి వేగం పెంచడంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు

ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు.

**మోదీ 21వ శతాబ్దపు నేత**

ప్రధాని నరేంద్ర మోదీని '21వ శతాబ్దపు నేత'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న మోదీకి అభినందనలు తెలిపారు. తాను ఎందరో ప్రధానులను చూశానని, కానీ మోదీలా విశ్రాంతి లేకుండా అంకితభావంతో పనిచేసే ప్రగతిశీల నేతను చూడలేదని అన్నారు. "సరైన సమయంలో, సరైన చోట, సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారు. ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మోదీ సంకల్పం వల్లే 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో 4వ స్థానానికి చేరిందని, 'వికసిత్ భారత్' లక్ష్యంతో 2047 నాటికి దేశం సూపర్ పవర్‌గా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సైనికపరంగా 'ఆపరేషన్ సింధూర్' ద్వారా భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు.

**జీఎస్టీ 2.0తో ప్రజలకు సూపర్ సేవింగ్స్**

'ఒకే దేశం - ఒకే పన్ను - ఒకే మార్కెట్' నినాదంతో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానంలో చేపట్టిన తాజా సంస్కరణలు చారిత్రాత్మకమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ 2.0తో దేశంలోని 99 శాతం వస్తువులు 0 నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని, ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ పన్ను తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఉపశమనం కలిగిందన్నారు. "ఈ సంస్కరణల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి సుమారు రూ.15 వేల వరకు ఆదా అవుతుంది. విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులు, కార్మికులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోంది," అని చంద్రబాబు పేర్కొన్నారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ సంస్కరణలను పండుగలా నిర్వహిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 98 వేల అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 'బచత్ ఉత్సవ్' కాస్తా ఇప్పుడు ప్రజల 'భరోసా ఉత్సవ్'గా మారిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**కేంద్రం అండతో రాష్ట్రం ప్రగతి పథంలో**

డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి కలుగుతున్న ప్రయోజనాలను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే 'సూపర్ హిట్' అయ్యాయని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. కేంద్రం అండతోనే అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వదేశీ' మంత్రం బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని, సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకు, చిప్‌ల నుంచి షిప్‌ల వరకు ఏపీలోనే తయారు చేసేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు.

**రాయలసీమకు హైకోర్టు బెంచ్.. పెట్టుబడుల వెల్లువ**

రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని, విశాఖలో ఆర్సెలార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్లతో గూగుల్ ఏఐ డేటా హబ్, నెల్లూరులో బీపీసీఎల్ రిఫైనరీ వంటి భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఇక్కడ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు సభాముఖంగా ప్రకటించారు. రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ల తయారీ,

గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. సెమీ కండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, హైవే, రక్షణ రంగాలకు చెందిన రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు గుర్తుచేశారు. బీహార్‌లో జరగబోయే ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కొనసాగింపుతో ఏపీ నెంబర్ వన్ కావడం గ్యారంటీ

- మొదటి పేజి తరువాయి

విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్‌పోస్ట్ సమీపంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరయ్యారు.

**ఇక్కడి ప్రజలంటే ఆయనకు ప్రేమ**

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోదీజీకి అపారమైన ప్రేమ. 16 నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ వన్ కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందింది. స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10 నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ వన్ కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ఫ్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటీష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు.

**రెండు పండుగలు ఒకేసారి!**

సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జీఎస్టీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు.

పేద ప్రజల చిరునవ్వే మన నమోకి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమోకి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జీఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సీఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

**మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు**

కేంద్రంలో మన నమో ... రాష్ట్రంలో మన సీబీఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్.

**దానికి ప్రత్యామ్నాయం లేదు... వాళ్లకు దిమ్మదిరిగిపోయింది!**

నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు.గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పహల్గాంలో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# గుజరాత్ రాజకీయాల్లో కీలక పరిణామం.. సీఎం తప్ప మంత్రులు మొత్తం రాజీనామా

- మొదటి పేజి తరువాయి

శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. "ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తన మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం విస్తరించనున్నారు" అని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.మంత్రివర్గంలో దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని బీజేపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. అంతేకాకుండా, ప్రస్తుత ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా, మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్నారు.

# మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు

- మొదటి పేజి తరువాయి

నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ కేవలం దేశాన్ని మాత్రమే కాకుండా, ఏకంగా రెండు తరాలను ముందుకు నడిపిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను ఆయన నిలబెట్టారు" అని అన్నారు.కూటమి బలోపేతంపై కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన కూటమి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడాలి. కనీసం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా కొనసాగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడని కీర్తించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేస్తామని, రాబోయే తరాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# యుద్ధానికి ముందే సేనాని పారిపోయాడు

- మొదటి పేజి తరువాయి

ఈ నిర్ణయంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఘాటుగా స్పందించారు. "యుద్ధం ప్రారంభం కాకముందే సేనాని పారిపోయాడు. ఇక సైన్యం పరిస్థితి ఏంటి?" అంటూ ఆయన పీకేను ఉద్దేశించి ఎద్దేవా చేశారు.బీజేపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు పాట్నా చేరుకున్న అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పీకే నిర్ణయం, ఆయన పార్టీ భవిష్యత్తుపై తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు.అంతకుముందు రోజు, తాను ఎన్నికల బరిలో నిలబడటం లేదని ప్రశాంత్ కిషోర్ ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత పనులపైనే పూర్తిగా దృష్టి సారించాలని జన్ సూరజ్ నిర్ణయించిందని, అందుకే తాను పోటీకి దూరంగా ఉంటున్నానని ఆయన తెలిపారు. ఇదే సమయంలో, బీహార్‌లో అధికార ఎన్డీయే ఓటమి ఖాయమని పీకే జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ తిరిగి రాలేరని, ఆయన నేతృత్వంలోని జేడీయూ 25 సీట్లు గెలవడం కూడా కష్టమేనని అన్నారు. తమ పార్టీకి 150 సీట్ల కంటే తక్కువ వస్తే అది ఓటమి కిందే లెక్క అని ఆయన పేర్కొన్నారు.పీకే నిర్ణయంపై బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా కూడా విమర్శలు గుప్పించారు. "ప్రశాంత్ కిషోర్ ఒక తెలివైన వ్యాపారవేత్త, ఎన్నికల ప్రచారకర్త. క్షేత్రస్థాయిలో పరిస్థితి అనుకూలంగా లేదని ఆయనకు అర్థమైంది. ఈ ఎన్నికల్లో ఓడిపోతే భవిష్యత్తులో తన వ్యాపారానికి గిరాకీ ఉండదనే భయంతోనే పోటీ నుంచి తప్పుకున్నారు" అని పూనావాలా ఆరోపించారు. ఇదే సందర్భంలో, బీజేపీ ప్రకటించిన 101 మంది అభ్యర్థుల్లో ఒక్క ముస్లిం కూడా లేకపోవడంపై అడిగిన ప్రశ్నకు అనురాగ్ ఠాకూర్ బదులిచ్చారు. "మేము గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తాం. మతం, కులం ఆధారంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించం. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్‌కే మా ప్రాధాన్యత" అని ఆయన వివరించారు.కాగా, బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

# నవంబర్ 14న కోర్టుకు రండి..

- మొదటి పేజి తరువాయి

నలుగురూ నవంబర్ 14న కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని స్పష్టం చేసింది. ఆ రోజు కోర్టుకు వచ్చి పర్సనల్ బాండ్ సమర్పించాలని ఆదేశించింది.వివరాల్లోకి వెళితే, ఫిల్మ్‌నగర్‌లోని దక్కన్ కిచెన్ హోటల్‌ను కోర్టు ఆదేశాలను ధిక్కరించి కూల్చివేశారనే ఆరోపణలపై దగ్గుబాటి వెంకటేశ్, రానా, సురేశ్ బాబు, అభిరామ్‌లపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి గురువారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా న్యాయస్థానం పై విధంగా ఆదేశాలు ఇచ్చింది.గతంలో ఇచ్చిన కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ ఈ కూల్చివేత జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నమోదైన కేసు విచారణలో భాగంగా దగ్గుబాటి కుటుంబ సభ్యులు కోర్టుకు హాజరు కావడం తప్పనిసరి అని న్యాయస్థానం పేర్కొంది.

# అక్రమ కట్టడాన్ని తొలగించిన రెవెన్యూ సిబ్బంది...!

## ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 16 :** రెవెన్యూ సిబ్బందికి అక్రమ కట్టడాన్ని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు గురువారం తొలగించారు. మండలంలోని కొయ్యూరు హై స్కూల్ ఎదుట చికెను కొట్టును గురువారం ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది తొలగించారు. గతవారం ఐటీడీఏ పీవో కు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులకు ఆమె ఆదేశించారు దీనితో గురువారం తొలగించడంతో ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా


# ప్రాణరక్షణే పరమోద్దేశ్యం

## విశాఖలో సీ.పీ.ఆర్, అనస్థీషియా అవగాహన ర్యాలీ




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** ప్రపంచ అనస్థీషియా దినోత్సవం, సీపీఆర్ అవగాహన వారోత్సవం సందర్భంగా విశాఖ పట్నం అనస్థీషియా సొసైటీ, ఆంధ్ర మెడికల్ కాలేజ్ అనస్థీషియా మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బీచ్ రోడ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ డా.శంక బ్రత బగ్చి, ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. కె.వి.ఎస్.ఎం. సంధ్యా దేవి, కేజీహెచ్ సూపరిం టెండెంట్ డా. ఐ. వాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కమిషనర్ సీపీఆర్ శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని, ప్రజా ప్రదేశాల్లో ఆటోమే టిక్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్లు ఏర్పాటు చేయా లని సూచించారు. అనస్థీషియాలజిస్టులు, ఎమర్జెన్సీ వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.

1846లో డా. విలియం మోర్టన్ ఎథర్ అన స్థీషియా ప్రదర్శించిన ఘట్టాన్ని గుర్తుచేసే ప్రపం చ అనస్థీషియా దినోత్సవం వైద్య రంగానికి మైలురాయిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

సీపీఆర్ పద్ధతుల ప్రదర్శనతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్యులు, విద్యా ర్థులు, పారామెడికల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభం






## ప్రజల్లో జీఎస్టీ అవగాహనకు కొత్త మైలురాయి!

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16 :**విశాఖపట్నంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పేరిట నిర్వహిస్తున్న ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైం ది. బెలూన్లు ఎగురవేసి ఫెస్టివల్‌కు శు భారంభం పలికిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసా ద్, రాష్ట్ర జీఎస్టీ అదనపు కమిషనర్ సీతారాం శేఖర్, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె. మాధవి, యుసిడి పీడీ సత్యవేణి, డిఆర్డిఏ పీడీ లక్ష్మీపతి, జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్.సి. హెచ్. శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాటల్లో.

ఇది చక్కటి కార్యక్రమం. ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలి. 'ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్' విశాఖ వాణిజ్యానికి కొత్త ఊపిరి ఇ %శ్రీ%స్తుంది, అని కలెక్టర్ పేర్కొన్నారు.జీఎస్టీ రిఫా ర్మ్ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నాలుగు స్లాబ్‌ల నుంచి రెండు స్లాబ్‌లకు జీఎస్టీ తగ్గించ డం శు భపరిణామం. ఇది 1990లలో ఎల్.పి.జి. సంస్కరణల తరహాలో చరిత్రాత్మక నిర్ణయం. దీని ప్రభావంతో ప్రజల ఆర్థిక శక్తి పెరుగుతుంది, భారత ఆర్థిక వ్యవస్థ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, అన్నారు.

2047 నాటికి దేశం నం.1 స్థానంలో నిలవడం ఖాయం. స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో 'జీఎస్టీ 2.0' కీలక పాత్ర పోషిస్తుంది, అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఆకట్టుకున్న స్టాళ్లు, సాంస్కృతిక ప్రదర్శనలు ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన 66 స్టాళ్లను కలెక్టర్ స్వయంగా సందర్శించి, అక్కడి ఉత్పత్తులు, ప్రదర్శనలను వీక్షించారు. సాయంత్రం నిర్వహిం చిన సాంస్కృ తిక ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి.

ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్' విశాఖను మరింత మెరుగైన నగరంగా తీర్చిదిద్దడంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం,66 స్టాళ్లు, విభిన్న రంగాల ప్రదర్శనలు,ప్రజల్లో జీఎస్టీ ప్రయోజనాలపై చైతన్యం

విశాఖ ఆర్థిక అభివృద్ధికి నూతన దిశ

చివరగా ఈ ఫెస్టివల్ ప్రజల ఆదరణతో విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.






# ఎక్సైజ్ నిబంధనలు బేఖాతరు చేస్తున్న గణేష్ వైన్స్.



- వైన్ షాప్ లో పర్మిట్ గదులను ఏర్పాటుకు ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం.
- బాటిల్కుకు 20 రూపాయలు అదనంగా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు.

**అరకులోయ పెన్ పవర్ 16:**అరకులోయ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారికి అనుకోని గణేష్ వైన్స్ ఎక్సైజ్ శాఖ నిబంధనలు ఆదేశాలను బేఖాతారు చేస్తున్నారు. మద్యం పాలసీ నిబంధనలకు విరుద్ధంగా 1 బాటిల్కుకు 20 అదనంగా బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా ,కేసులు కేసులుగా మద్యం సరఫరా చేస్తున్నారు. స్థానికులు, మద్యం వినియోగదారులు ప్రశ్నిస్తే ఎమ్మెల్యేలు,ఎం.పిలు అండగా ఉన్నారని ఎదురు సమాధానం చెప్తున్నారూ. దుకాణంలో విక్రయదారు దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ ప్రధాన రహదారి గణేష్ వైన్స్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకు విరుద్ధంగా బస్తాలతో,డబ్బులతో, కేసులు కేసులుగా ఎక్కువగా బెల్ట్ షాపుల్లో విక్రయిస్తున్నారు.అనధికార బెల్ట్ నిర్వాహకులకు 50 సీసాల వరకు విక్రయిస్తూ ప్రభుత్వానికి సవాలు విసిరుతున్నారు.ప్రజా ప్రతినిధుల అండదండలో గణేష్ వైన్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా విక్రయాలు కొనసాగిస్తుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్ నిర్వాకం కారణంగా ఎన్నడు లేని విధంగా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందో అర్థం కావటం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. బెల్టు షాపుల్లో కేసులు కేసులు మద్యం సీసాలు దర్శనమిస్తూనే ఉన్నాయని, గణేష్ వైన్స్ యాజమాన్యం సరఫరా చేస్తుందని ప్రజలు గగ్గోలు పెడుతూన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని, కేసులు నమోదు చేయడం లేదని గిరిజనులు మండిపడు తున్నారు. ఇప్పటికైనా,జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఎక్సైజ్ సూపర్డెంట్, ఎక్సైజ్ శాఖ అరకులోయ గణేష్ వైన్స్ ఆగడాలపై ప్రత్యేక దృష్టి సారించి,నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని షాప్ లైసెన్స్ రద్దు చేయాలని మద్యం నిర్మూలన వ్యతిరేక సమితి సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళల గౌరవం చిత్తు చేసిన కూటమి పాలన

## ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆగ్రహం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16 :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల గౌరవం, భద్రత అనే పదాలు అర్థం కోల్పోయాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మె ల్సీ వరుదు కల్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విశాఖపట్నంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడిన ఆమె, కూటమి ఎమ్మెల్యేలు అధికార మదంతో వ్యవహరిస్తూ మహిళలపై దారుణ మైన వ్యాఖ్యలు చేస్తున్నారు అని మండిపడ్డా రు.మహిళల పట్ల కాలకేయుల్లా వ్యవహరిస్తు న్నారు,జీడీ నెల్లూరు సమన్వయకర్త కృపా లక్ష్మిపై ఎమ్మెల్యే థామస్ చేసిన వ్యాఖ్యలు మహిళా గౌరవాన్ని తాకే విధంగా ఉన్నాయని ఆమె ఖండించారు.

"ఒక దళిత మహిళపై ఇంత నీచంగా మాట్లాడ టానికి ఎమ్మెల్యేలకు ఎవరి అండ ఉందో ప్రజలు గమనిస్తున్నారు. ఇది సీఎం చంద్రబాబు అండ తోనే సాధ్యమైంది" అని ఆమె ఆరోపించారు.

ఎమ్మెల్యే థామస్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, కృపాలక్ష్మికి క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు.

టీడీపీ అంటే ఇప్పుడు తెలుగు దురహంకార పార్టీ,వరుదు కల్యాణి మాట్లాడుతూ, తెలుగుదే శం పార్టీ ఇప్పుడు తెలుగు దురహంకార పార్టీగా మారిపోయింది. మహిళల గౌరవం అనే పదం ఆ పార్టీకి తెలియదు అని విమర్శించారు.టీడీపీ నేతలు మహిళలను అవమానించడం, బెదిరిం చడం, వేధించడం అలవాటుగా మారిందని ఆమె అన్నారు.ఎమ్మెల్యే థామస్ లాంటి వారు దేవుడి పేరుకే గౌరవం ఇవ్వరు. మహిళల గౌర వం గురించి వారు మాట్లాడటం అంటే అవమా నం అని ఆమె తీవ్రంగా విమర్శించారు.సుగాలీ ప్రీతి తల్లిని ఎందుకు అరెస్ట్ చేశారు?కూటమి ప్రభుత్వం మహిళలపై జరిగిన అకృ త్యాలపై మౌనంగా ఉండి, సుగాలీ ప్రీతి తల్లిని అరెస్టు చేయడం దారుణమని వరుదు కల్యాణి ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ సుగాలీ ప్రీతి కుటుంబం పేరుతో ఓట్లు అడిగారు. కానీ అధికారంలోకి రాగానే ఆమె తల్లిని నిర్బంధించడం ఎంత న్యాయం? అని ఆమె ప్రశ్నించారు.సీబీఐ విచారణ హామీ ఇచ్చి న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె నిలదీశారు.మహిళలపై దాడులు, వేధింపులు స్పందించని ప్రభుత్వం

టీడీపీ, జనసేన నేతల దుర్వ్యవహారాలు వరు సగా బయటపడుతున్నా సీఎం చంద్రబాబు, లోకేష్ మౌనంగా ఉన్నారని ఆమె ఆరోపించారు.

కోట వినుతపై కుట్రలు, ఉప్పాల హారికపై దా డులు, వీఆర్వో ఆత్మహత్యాయత్నం, సత్యవేడు ఘటనలు ఇవన్నీ ఈ ప్రభుత్వ నిశ్చేష్టతకు నిద ర్శనాలు అని ఆమె అన్నారు.తక్షణ చర్యలు తీసుకోవాలి.ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలపై పోలీస్ స్టేషన్‌తో పాటు ఎస్సీ కమిషన్, నేషనల్ ఉమెన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వరుదు కల్యాణి తెలిపారు.మా పార్టీ నేతలపై దుర్భాషలాడిన ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్ప కపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడ తాం అని ఆమె హెచ్చరించారు. మొత్తంగా, కూటమి పాలనలో మహిళల గౌరవం, రక్షణ రెండూ ప్రమాదంలో పడిపోయాయని వరుదు కల్యాణి తీవ్రంగా విమర్శించారు.

మహిళల గౌరవం కాపాడలేని ప్రభుత్వం అధికా రంలో ఉండటానికి అర్హం కాదు అని ఆమె వ్యాఖ్యానించారు.

# డీఎస్సీ నియామకాల్లో గిరిజనులకు భారీ అన్యాయం- మౌనంగా ఉన్న నాయకులపై ఆవేదన

- గిరి జనజాగృతి సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు ముర్ల వెంకట రమణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 16:** డీఎస్సీ నియామకాల్లో జీవో నెంబర్ 3 అమలు కాకపోవడంతో సుమారు 2 వేలమంది గిరిజన నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు కోల్పోయారు. దీనివల్ల వేలాది గిరిజన కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయని గిరి జనజాగృతి సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. “రెండువేల ఉద్యోగాలు కోల్పోవడం అంటే, రెండువేల గిరిజన కుటుంబాలు నెలకు దాదాపు పదికోట్ల రూపాయల ఆదాయం కోల్పోవడం. ఇది కేవలం ఉద్యోగం కోల్పోవడమే కాదు ు ఒక సమాజం వెనక్కి వెళ్లిపోవడమే” అని ఆయన అన్నారు. ఉద్యోగం ఉంటే కుటుంబానికి%ొ% సమాజానికి లాభం,ఒక వ్యక్తికి ఉద్యోగం ఉంటే ఆ కుటుంబానికి నెలవారీ స్థిరమైన ఆదాయం లభిస్తుంది. ఆ ఆదాయం ద్వారా ఆహారం, బట్టలు, గృహం, పిల్లల విద్య, వైద్యం వంటి అవసరాలు తీరతాయి. ఉద్యోగులు పన్నులు చెల్లించడం ద్వారా ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుంది. కుటుంబ స్థిరత్వం, పిల్లల భవిష్యత్తుపై విశ్వాసం పెరుగుతుంది. అలాగే ఉద్యోగం లేకుంటే వచ్చే సమస్యలు అనేకం. కుటుంబ ఆదాయం ఆగిపోతుంది. అప్పులు, విద్యా ఖర్చులు భారమవుతాయి. ఆందోళన, మానసిక ఒత్తిడి, కుటుంబ కలహాలు పెరుగుతాయి. చిన్న వ్యాపారాలు కూడా దెబ్బతింటాయి. పేదరికం, నిరాశ, నేరాలు పెరిగే ప్రమాదం ఉంటుంది అన్నారు. ముర్ల వెంకటరమణ మాట్లాడుతూ, “ఇంత పెద్ద నష్టం జరిగినా ఆదివాసీ రాజకీయ నాయకులు, ఉద్యోగ సంఘాలు మౌనంగా ఉండటం బాధాకరం. ఎన్నికల సమయంలో అభివృద్ధి హామీలు ఇచ్చిన వారు ఇప్పుడు స్పందించడం లేదు. ఇలాంటి సమయంలోనే నాయకత్వం అవసరం” అని అన్నారు.

నాయకులకు పిలుపు:

“మా పక్షాన చట్టసభల్లో మీరు మాట్లాడకపోతే ు మా గోడు ఎవరు వినిపిస్తారు? మీరు మౌనంగా ఉంటే మాకు దిక్కెవరు? దయచేసి మౌనం విడిచి గిరిజన సమాజం కోసం బహిరంగంగా మాట్లాడండి” అని ఆయన పిలుపునిచ్చారు.

# సీలేరు ఎస్ఐగా ఎండి యాసిన్ బాధ్యతలు స్వీకరణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు పోలీస్ స్టేషన్‌కి ఎండి యాసిన్ కొత్త సబ్ ఇన్స్పెక్టర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎండి యాసిన్ ఇంతకు ముందు శ్రీకాకుళం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. అనంతరం బదిలీపై అల్లూరి సీతారామరాజు జిల్లాకు వచ్చారు. ఈ మేరకు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ ఆదేశాల మేరకు యాసిన్ ను సీలేరు ఎస్ఐగా నియమిస్తూ, ఇక్కడ పనిచేసిన పూర్వ ఎస్ఐను అల్లూరి జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీ చేశారు.

# వర్ధంతి సందర్భంగా వినూత్న రీతిలో మొక్కల పంపిణీ




**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ :16 :** తల్లి జ్ఞాపకార్థం మొక్కను పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ తన తల్లి జ్ఞాపకార్థం పలువురికి భోజనాలు ఏర్పాటు చేసి, మొక్కలు అందజేసి, తల్లి రుణం తీర్చుకున్నారు కొయ్యూరు గ్రామనికి చెందిన అనిశెట్టి చిరంజీవి బ్రదర్స్ కొయ్యూరు గ్రామానికి చెందిన అనిశెట్టి సత్యవతి ప్రథమ వర్ధంతి సందర్భంగా తన కుమారులు సీనియర్ టిడిపి నాయకులు అనిశెట్టి వీర వెంకట సత్యనారాయణ (వీరబాబు), చిరంజీవి, నాగేశ్వరరావు (నాగబాబు)లు గురువారం పలువురికి భోజనాలు ఏర్పాటు చేసి, వినూత్న రీతిలో పూల మొక్కలు పంపిణీ చేసి తల్లి రుణం తీర్చుకున్నారు. తల్లి రుణంతోపాటు పదిమందికి మేలు కలగాలన్న వారి సంకల్పాన్ని పలువురు అభినందించారు. అలాగే,తమ తల్లి ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు. అనిశెట్టి సత్యవతి ఈనెల 6వ తేదీ సోమవారం కాలం చేశారు. 9వ రోజు గురువారం ప్రథమ వర్ధంతి కార్యక్రమం కొయ్యూరు గ్రామంలో నిర్వహించారు. .ఈ సందర్భంగా పలువురికి భోజనాలు ఏర్పాటు చేసి, జ్ఞాపకార్థం పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు కాకూరి చంద్రరావు, గాడి సత్యనారాయణ, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు,కుటుంబ సభ్యులు అనిశెట్టి సత్యనారాయణ, సత్తిబాబు, రామకృష్ణ, మల్లిక, గణేష్, ప్రియాంక, గుడివాడ సత్యనారాయణ, గ్రామస్తులు సర్పంచ్ మా కాడ బాలరాజు,మొట్టడం రాజశేఖర్, మా కాడ బూరుగులయ్య, లోతా భీమరాజు, ఉబ్బల రాజేష్, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ నల్లజెండాలతో మజ్జివలసలో నిరసన

- గిరిజన మంత్రి,జిల్లాకలెకర్ ఆదేశాలను ఏమాత్రం విశ్వసించని గిరిజనులు.
- చలో కలక్టరేట్ విజయవంతం చేయాలని గిరిజన సంఘం పోరాట కమిటీ పిలుపు
- శాంతియుత చలో కార్యక్రమాన్ని అధికారులు అశాంతిని కలగజేయకండి.!
- పోరాట కమిటీ నాయకులు క్రిష్ణ రావు.



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 16:**హుకుంపేట మండలం మజ్జివలస, తుంబవలస గ్రామాలలో నల్లజెండాలు బెడ్జిలతో బారి నిరసన ప్రదర్శన, గిరిజన సంఘం కార్యదర్శి,పోరాట కమిటీ నాయకులు టి క్రిష్ణరావు,కన్వీనర్ కృష్ణం రాజు ఆధ్వర్యంలో చేపట్టడమైనదని వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనలో బాగంగా, ఆదివాసి గిరిజన సంఘం,మరియు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు మేరకు నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు నిరసిస్తూ ఈ నిరసన ప్రదర్శన జరుగుతుందని అన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర పర్యావరణ అనుమతులు వెనక్కి తీసుకోవాలని,ఏకపక్షంగా ప్రభుత్వం విడుదల చేసిన 51,13,2 జీఓ లను రద్దు చేయాలని,ఈ నిరసన యొక్క ప్రధాన ఉద్దేశమని అన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టును వెతిరేకిస్తూ ఆదివాసులు చేపడుతున్న ఆందోళనాలను.దృష్టిలో ఉంచుకొని గిరిజన మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్ కుమార్ గార్లు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేస్తున్నట్టు, ఆదివాసులు ఆందోళన చెందనక్కర లేదని చేసిన ఆదేశాలను ప్రభావిత ప్రాంత ప్రజలు మరియు పోరాట కమిటీ నాయకులు ఏమాత్రం విశ్వసనీయత చూపటం లేదన్నారు.

వారు జీఓ నెంబర్ 2, 13,51రద్దు చేయడం గూర్చి మాట్లాడ లేదన్నారు.

జీఓ లు రద్దుచేసి శాశ్వతంగా హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం ఆపేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు.

మంత్రిగారూ, కలక్టర్ ప్రాజెక్టు తాత్కాలిక నిలుపుదల కోసమే మాట్లాడు తున్నరానీ అన్నారు.

ఇది ఆదివాసులకు మోసం చేయడమే అన్నారు.

జీఓలు రద్దు చేయకపోతే ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు.

రేపు ఛలో కలక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఆదివాసులు,పవర్ ప్రాజెక్టు ప్రభావిత ప్రజలు చేసే, శాంతియుత చలో కార్యక్రమాన్ని అశాంతిని కలుగ జేయవద్దని పోలీసులకు,అధికారులకు ఆదివాసీ గిరిజన సంఘం పోరాట కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు ఈ కార్యక్రమానికి పోరాట కమిటీ నాయకులు కన్వీనర్ సురేష్ కుమార్ కృష్ణం రాజు ఎంపీటీసీ హరిబాబు పోరాట కమిటీ సభ్యులు నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాండికోరి గ్రామంలో మంచినీటి కోసం కటకట





- నాలుగు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి
- మరమ్మతులకు గురైన కరెంటు మోటారు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పులవాడ పంచాయతీ పరిధిలోని సాండికోరి గ్రామంలో గత నాలుగు రోజులుగా గ్రామస్తులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఒకే చేతిపంపు పనిచేస్తున్నా, బోరు నుండి సరైన నీరు రాకపోవడంతో పాటు మలినాలు వస్తున్నాయి అని స్థానికులు తెలిపారు. మరొక చేతిపంపు పూర్తిగా పనిచేయడం లేదని, అలాగే కరెంటు మోటారు కూడా చెడిపోయి మరమ్మతులు అవసరమవుతున్నాయని వారు వాపోయారు. ఎండాకాలం రాకముందే నీటి సమస్య తలెత్తడంతో గ్రామ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. “తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని బోర్లు, మోటార్లను మరమ్మతులు చేయించి నీటి ఎద్దడిని తీర్చాలి” అని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాలలో ప్రతి అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా..!



**ఏ ఎం సి డైరెక్టర్ కోటేశ్వరరావు పడాల్**

**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 16:**అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం చీకుమదుల పంచాయతీ, పెదనందిపుట్టు గ్రామంలో జనసేన పార్టీ చీకుమదుల పంచాయతీ ఇంచార్జ్ కొర్ర రాజారావు, గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు సమావేశంలో స్థానిక సమస్యలు తెలుసుకోవడానికి హుకుంపేట మండల జనసేన పార్టీ అధ్యక్షులు%ఙ%ఏ ఎం సి డైరెక్టర్ బలిజ కోటేశ్వరరావు పడాల్ గ్రామానికి సందర్శించారు గ్రామంలోని ప్రధాన సమస్యలు చీకుమదుల నుంచి పాడేరు చేరుకోవడానికి రోడ్డు సదుపాయం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్తులు దరఖాస్తు రూపంలో తెలియజేసారు. తప్పకుండ కూటమి ప్రభుత్వం దృష్టిలో పెడతామని, అలాగే జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని హామీ ఇచ్చారు మరియు రంగరాజు పల్లి గ్రామంలో విద్యుత్ స్థంబాలు శిదిలా వ్యవస్థకు చేరుకొని గ్రామంలో ప్రమాదానికి పొంచి ఉందని ఈవిషయం విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని వెంటనే సిమెంట్ స్థంబాలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని గ్రామస్థులకు హామీ ఇవ్వడం ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బూడిద నాగరాజు, కార్యదర్శి శరభ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం...!



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 16 :** మండలంలోనిమర్రిపాలెంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో గురువారం మర్రిపాలెం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో “ప్రపంచ ఆహార దినోత్సవం” ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. సుధ మాట్లాడుతూ...ఆహారాన్ని వృథా చేయరాదు, మితంగా ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు బి. కుమారి మాట్లాడుతూ...ఆహార దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికెటి మహాలక్ష్మి, మాట్లాడుతూ ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, మరియు అధ్యాపకేతర సిబ్బంది,మరియు విద్యార్థినులు, పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమలో అభివృద్ధి పనులపై సమీక్ష

**అధికారులకు ఎమ్మెల్యే గణబాబు స్పష్టమైన దిశానిర్దేశం**





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ, ఈ రోజు గోపాలపట్నంలోని నియోజకవర్గ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో జీవీఎంసీ జోన్-6, జోన్-8 అధికారులతో కలిసి జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డ్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న డ్రెయిన్ నిర్మాణం, సీసీ రోడ్లు, బీట్ రోడ్‌లు, యుజిడి లైన్లు, వాటర్ సప్లై పనులు, ఎలక్ట్రిక్ పనులు వంటి మౌలిక వసతుల పనుల పురోగతిపై సమగ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ప్రతి పనిని వేగంగా పూర్తి చేసి, ప్రజలకు గడిచిన కాలంలో తలెత్తిన అసౌకర్యాలు ఇకపై లేకుండా చూడాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం సాధ్యమే” అని స్పష్టం చేశారు.

**గోపాలపట్నం జడ్పీహెచ్ స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి పనులు..**

ఈ గ్రౌండ్‌లో ఓపెన్ జిమ్ నిర్మాణం, క్రీడా మైదానం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నెలలో రాష్ట్రస్థాయి గేమ్స్, 5కె రన్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. “గ్రౌండ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. విశాఖ పేరు రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలా ఈ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జోన్ 8 జోనల్ కమిషనర్ శంకరరావు, జోన్ 5 కమిషనర్ రాము, వాటర్ సప్లై ఎస్ఈ కె. శ్రీనివాస్, ఈఈలు సంతోషి, దిలీప్, ప్రసన్న, డిఈ వీరయ్య, టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్, నియోజకవర్గ కూటమి నేతలు, వార్డ్ నాయకులు, మహిళా నాయకులు, బూత్ ఇంచార్జులు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా స్థానిక అభివృద్ధికి మరింత గతి చేరనుంది. పెండింగ్ పనులపై స్పష్టమైన సమీక్ష, ప్రతిపాదనలు, సమయబద్ధ చర్యలతో ప్రజల మౌలిక వసతుల అవసరాలను తక్షణమే తీర్చే దిశగా చర్యలు తీసుకోవాలని గణబాబు హితవు పలికారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం మెరుగైన అభివృద్ధికి బాటలు వేయనుందని ఆశాజనక సంకేతాలు వ్యక్తమవుతున్నాయి.

# "ఆదివాసీలంటే అంత నిర్లక్ష్యమా?" పెదవలస కాఫీ రైతుల ఆవేదన





- రిలే నిరాహార దీక్ష 11వ రోజు...
- పరిహారం జాబితాల్లో వ్యత్యాసంపై అధికారులు స్పష్టత ఇవ్వాలంటూ డిమాండ్


**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 16:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలసలో కాఫీ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 11వ రోజుకు చేరుకుంది.516 ఈ జాతీయ రహదారి నిర్మాణంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, కాఫీ తోటలు కోల్పోయిన రైతులకు పరిహారం విషయంలో కనిపించడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గురువారం జరిగిన దీక్ష శిబిరంలో రింతాడ ఉప సర్పంచ్ మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షులు సోమేష్ కుమార్, పీసా కార్యదర్శి మల్లేష్, ఆదివాసీ యువకులు సత్యనారాయణ, రాజు, కుమారి పాల్గొని రైతులకు సంఘీభావ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం అధికారులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉందని హైవే నిర్మాణం పట్ల చూపిస్తున్న శ్రద్ధ నష్టపోతున్న రైతుల వైపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిహారం జాబితాల్లో వ్యత్యాసం రైతుల్లో ఆందోళనకు దారితీసింది:**
జాతీయ రహదారి 516ఈ నిర్మాణ పనుల్లో భాగంగా పెదవలస, చాపరాతిపాలెం గ్రామాల ఆదివాసీ రైతులు తమ కాఫీ తోటలు కోల్పోతున్నారు. ఈ తోటలకు పరిహారం చెల్లించేందుకు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏ.పి.ఎఫ్.డి.సి సెప్టెంబర్‌లో విడుదల చేసిన మొదటి జాబితాలో 38 మంది రైతులకు 4,18,29,808 రూపాయల పరిహారం ప్రకటించారు.అయితే, రహదారి పనులు ప్రారంభమైనప్పటికీ రైతులకు పరిహారం అందలేదు. రైతుల నిరసనల తర్వాత తాజాగా విడుదలైన రెండవ జాబితాలో అదే 38 మంది రైతులకు కేవలం రూ /-40,63,342 మాత్రమే పరిహారంగా పేర్కొనడం రైతుల్లో ఆందోళన కలిగించింది. ఉదాహరణకు, రైతు పూజారి రామలింగంకు మొదటి జాబితాలో 118 కాఫీ మొక్కలకు ?2,82,579 పరిహారం ప్రకటించగా, రెండో జాబితాలో అదే రైతుకు రూ /-41,036 మాత్రమే పేర్కొనడం రైతుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.

**"పరిహారంపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి" రైతుల డిమాండ్:**
ఈ వ్యత్యాసంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనకు స్పందిస్తూ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఇటీవల దీక్ష శిబిరాన్ని సందర్శించి రైతులకు భరోసా ఇచ్చినప్పటికీ, పరిహారం ఇంకా అందలేదని వారు తెలిపారు."హైవే నిర్మాణంపై అధికారులు, కాంట్రాక్టర్లు ఎంత శ్రద్ధ చూపుతున్నారో ఎ కాఫీ రైతుల న్యాయబద్ధమైన హక్కులపై మాత్రం అంత నిర్లక్ష్యం ఎందుకు?" అని ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ ప్రశ్నించారు. "ఇప్పటికైనా ప్రభుత్వమే తగిన న్యాయం చేయాలి. లేకపోతే రైతుల పక్షాన ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగిస్తాం," అని రైతులు హెచ్చరించారు.

# సింహాచలంలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన





**భక్తులు తరలివచ్చిన పుణ్య ఘడియలు**

**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** పురాణ ప్రసిద్ధి గల శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి ఆలయంలో గురువారం స్వామివారి ఆలయ ప్రాంగణం అపూర్వమైన దృశ్యాలకు వేదికయింది. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్రంలో శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. ఈ మహా మంగళ కార్యాన్ని సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ వైదిక సిబ్బంది, అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుభ ముహూర్తంలో 108 బంగారు పుష్పాలతో శ్రీ స్వామివారికి పుష్పార్చన చేయడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఉదయం వేకువజామునే ఆలయ అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవ ద్వారా మేల్కొలిపి, నిత్య పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కల్యాణ మండపములో శ్రీ లక్ష్మీదేవి, భూదేవి సమేతంగా శ్రీ గోవిందరాజ స్వామి వారి ప్రతిమలను వేదికపై అధిష్ఠాపించి, వేద మంత్రోచ్ఛారణ మధ్య స్వర్ణ పుష్పార్చన చేయబడింది. దేశం నలుమూలల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ పుణ్య ఘడియకు సాక్షులయ్యారు. స్వర్ణ పుష్పార్చన సందర్భంగా వేద ఘోషలు, నాదస్వర మంగళ వాయిద్యాలు ఆలయాన్ని మంగళమయంగా మార్చాయి. భక్తులు ప్రత్యక్షంగా స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని పుణ్యం కట్టుకున్నారు. ఈ కార్యక్రమం ప్రతిఒక్కరిని ఆధ్యాత్మికంగా ముద్రింపజేసిందని, భవిష్యత్తులో ఇలాంటి పూజల నిర్వహణకు మరింత ఏర్పాట్లు చేపడతామని సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** ఉత్తరాంధ్ర భక్తులకు ఆధ్యాత్మిక పునీతంగా నిలిచిన పర్వత మండిత పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో నేటి నిత్యకళ్యాణోత్సవం అత్యంత శ్రద్ధాభక్తులతో, వైభవంగా, ఆచారసాంప్రదాయాల నడుమ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకస్వాములు, ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో కూడి పుణ్యమయమైన కల్యాణ మండపంలో అత్యంత శోభాయమానంగా అధిష్టింపజేశారు. ఈ మహోత్సవానికి హాజరైన భక్తుల గోత్రనామాలతో సంకల్పం చేయబడి, పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రమాణానుసారం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కల్యాణ కార్యక్రమం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం లతో ప్రారంభమై, అనంతరం కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర %-% బెల్లం కార్యక్రమం, మాంగళ్యధారణ, తలంబ్రాలు వంటి సంప్రదాయ ప్రక్రియలతో ఊపొంగిపోయింది. ఈ సందర్భంగా స్వామివారి కోలాహలవంతమైన సన్నిధిలో పండుగ వాతావరణం నెలకొంది. కల్యాణం అనంతరం మంత్రపుష్పం మరియు మంగళాశాసనాల అనంతరం, భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు అందజేయబడ్డాయి. అలాగే స్వామివారి ప్రత్యేక అంతరాలయ దర్శనం కూడా కల్పించబడింది. ఈ కార్యక్రమానికి ఉభయులుగా హాజరైన భక్తజనం, స్వామివారి అనుగ్రహాన్ని పొందినట్లు మిక్కిలి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆలయ ప్రాంగణం మొత్తం దివ్యమైన వేదఘోషలతో, భక్తిరసమయ ఉత్సాహంతో నిండిపోయింది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని అత్యంత సమర్థంగా నిర్వహించిన దేవస్థాన కార్యనిర్వాహణాధికారులు, అర్చకులు, సిబ్బందికి భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హైవే నిర్మాణం కారణంగా నష్టపోయిన కాఫీ రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 16:**హైవే రహదారి నిర్మాణం కారణంగా నష్టపోయిన కాఫీ రైతులకు న్యాయం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజును పెదవలస - చాపరాతిపాలెం గ్రామాల రైతులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.హైవే నిర్మాణంతో 38 మంది కాఫీ మరియు మిరియాల తోట రైతులు తమ పంటలను కోల్పోయారు. ఈ క్రమంలో పాడేరు సబ్ కలెక్టర్,ఎన్.హెచ్ 516ఈ జాతీయ రహదారి అధికారులు సమక్షంలో జరిగిన నష్టపరిహారం అంచన ప్రక్రియ రైతులకు న్యాయబద్ధంగా లేకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ.పీ.ఎఫ్.డి.సి విభాగం సర్వే ఆధారంగా సరైన నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుల తరఫున లంబసింగి రమేష్, కంకిపాటి మోహన్ గాంధీ, శ్రీనివాస్ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు నివారణకు అవగాహన పెంపొందించుకోవాలి

- గోపాలపట్నం రైతు బజార్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెస్ట్ క్రైమ్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, నిత్యజీవితంలో తరచూ ఎదురవుతున్న దొంగతనాలు, మోసాలు వంటి నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గోపాలపట్నం రైతుబజార్ ప్రాంగణంలో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వెస్ట్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎం. చంద్రమౌళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మరియు గోపాలపట్నం క్రైమ్ ఎస్ఐ జితేజేశ్వరరావు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగదు, మొబైల్ ఫోన్లు, బంగారు ఆభరణాల వంటి విలువైన వస్తువులపై జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు స్వయంగా అప్రమత్తంగా ఉండడం ద్వారా నేరాల రూఢిని తగ్గించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో, బజార్లలో ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

**సీసీ కెమెరాల అవసరం పట్ల ప్రత్యేక దృష్టి..**
నేర నివారణలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని, ప్రతి వాణిజ్య స్థలంలో, ముఖ్యంగా రైతు బజార్ వంటి రద్దీ ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరిగా ఉండాలన్నారు. దీని ద్వారా నేరాలను చట్టపరంగా గుర్తించడానికి, నేరగాళ్లను పట్టుకోవడంలో పోలీసులు సత్వరంగా స్పందించగలుగుతారు.

**ప్రజా భాగస్వామ్యం అవసరం..**
నేరాలపై కేవలం పోలీసులు మాత్రమే శ్రద్ధ వహిస్తే సరిపోదని, ప్రతి పౌరుడూ జవాబుదారీతతో వ్యవహరించాలని, సామాజిక బాధ్యతగా ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. నేరాల నివారణలో పౌరులతో భాగస్వామ్యం అత్యంత అవసరమని స్పష్టంగా తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో గోపాలపట్నం రైతుబజార్ ఈవో ప్రసాద్, సాంబశివరావు, గోపాలపట్నం క్రైమ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు. రైతుబజార్‌కు వచ్చే వినియోగదారులు, వ్యాపారులు ఈ కార్యక్రమం ద్వారా నేరాల పట్ల అప్రమత్తత పెంచుకుంటామని, భద్రతపై మరింత దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

# జీఎస్టి రవాణాశాఖ ర్యాలీ

పేద, మధ్య తరగతికి ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్



**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 16 :**గోపాలపట్నం ప్రాంతంలో జీఎస్‌టి రవాణా శాఖ ఆధ్వర్యంలో ఒక అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని రవాణాశాఖ మరియు స్థానిక పోలీస్ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. ర్యాలీ బంక్ ప్రాంతం నుంచి గోపాలపట్నం వరకు సాగింది. ఈ సందర్భంగా జీఎస్‌టి (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) పై అవగాహన కల్పిస్తూ ప్రజల్లోకి చొరవతో వెళ్లిన అధికారులు, జీఎస్టి వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలకు లభిస్తున్న ప్రయోజనాల గురించి వివరించారు. జీఎస్‌టీ అమలతో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పన్ను వ్యవస్థలో పారదర్శకత ఏర్పడిందని, ముఖ్యంగా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.15వేలు వరకు ఆదా అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ విధానం వలన దినసరి వినియోగ వస్తువులపై పన్ను భారం తగ్గింది.

**తక్కువ జీఎస్‌టీ రేట్లు – ప్రజలకు ఊరట..**
ప్రస్తుతం దేశవ్యాప్తంగా 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితంగా లేదా అత్యల్పమైన జీఎస్‌టీ రేట్లతో అందుబాటులో ఉన్నాయి. వాటిలో 0% జీఎస్‌టీ కొన సాధారణ వినియోగ వస్తువులు, 18% జీఎస్‌టీ సాధారణ సేవలు మరియు మితమైన విలువ ఉన్న వస్తువులు ఇప్పటి పరిస్థితిలో ప్రధానంగా రెండు పన్ను స్లాబులు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయి, ఇది పన్ను విధానాన్ని సులభతరం చేస్తోంది. వ్యాపారులకు ఏకరీతి పన్ను విధానం వలన విజ్ఞప్తులు తక్కువయ్యాయని, ట్యాక్స్ కట్టడంలో స్పష్టత రావడంతో చిన్న వ్యాపారులు కూడా తక్కువ పరస్పర సమస్యలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. ర్యాలీకి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. విద్యార్థులు, వ్యాపారులు, సామాన్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జీఎస్‌టీపై అవగాహన కల్పించే పోస్టర్లు, ఫ్లెక్సీలు ప్రదర్శించబడాయి.

# విశాఖ ఉక్కు పునరుజ్జీవనంలో చారిత్రాత్మక మలుపు





- స్టీల్ ప్లాంట్ కి ఊరట నిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు
- 2,400 కోట్ల బకాయిలను షేర్లుగా మార్చిన నిర్ణయం ఉక్కు పరిశ్రమకు ఊరట
- 14,000 కోట్ల రివైవల్ ప్యాకేజీతో ప్లాంట్ భవిష్యత్తు సురక్షితం
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**గాజువాక :పెన్ పవర్ , అక్టోబర్, 16** విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్వాగతించారు.భారీ పరిశ్రమల శాఖ ఉత్తర్వుల ప్రకారం 2,400 కోట్ల విద్యుత్ బకాయిలను షేర్లుగా మార్చి ప్లాంట్‌కు ఊరట కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషికి ప్రతిఫలం అని పల్లా పేర్కొన్నారు.

విశాఖ ఉక్కు పునరుద్ధరణ కోసం కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. 11,500 కోట్ల ప్యాకేజీలో ఇప్పటికే 9,500 కోట్లు జమయ్యాయి. ఇప్పుడు 2,400 కోట్ల బకాయిలను షేర్ క్యాపిటల్‌గా మార్చడం వల్ల ప్లాంట్‌కు ఆర్థిక స్థిరత్వం వస్తుంది. ఇది ఉక్కు పరిశ్రమలో ఒక చారిత్రాత్మక అడుగు అని వివరించారు.

స్టీల్ ప్లాంట్ %-%ప్రజలు వాస్తవాలు గ్రహించాలని

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై జగన్ రెడ్డి ముఠా మరియు కొన్ని యూనియన్లు ముఖ్యంగా సి ఐ టి యు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని పల్లా స్పష్టం చేశారు. క్యాప్టివ్ మైన్స్ లేకుంటే ప్లాంట్ నడవదు అన్నది పూర్తిగా అబద్ధమని, ఎఫ్ ఈ కంటెంట్ 40 శాతం కంటే తక్కువ ఉన్న గనులు ఉత్పత్తికి పనికిరావని చెప్పారు. బ్రేక్ ఈవెన్ రావాలంటే 60 శాతం ఉత్పత్తి జరగాలి, అంటే రోజుకు 15,000 మెట్రిక్ టన్నులు అవసరం. ప్రస్తుతం మూడో బ్లాస్ట్ ఫర్నేస్ వాడకంలోకి రావడంతో ఉత్పత్తి పెరుగుతోందని వివరించారు. కేంద్రం ఇచ్చిన 11,500 కోట్ల ప్యాకేజీలో ఇప్పటికే 9,500 కోట్లు ఆర్ ఐ ఎన్ ఎల్ ఖాతాలో జమ కాగా, కార్మికులు కష్టపడి పనిచేసి ప్లాంట్ పూర్వ వైభవం తిరిగి తీసుకురావాలని కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. కానీ గతంలో అనధికార ఉద్యోగుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్న కొందరు నేతలు కార్మికుల్లో అనుమానాలు రేపుతూ, కావాలనే అపోహలు వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు.

జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగాలు లేవు, పెట్టుబడులు లేవు, అభివృద్ధి లేదు. రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసి, తన స్వార్థం కోసం ప్రజల భవిష్యత్తును చీకట్లోకి నెట్టేశారు. లాజిస్టిక్స్ రంగాన్ని నిర్వీర్యం చేసి, పరిశ్రమలను మూలం నాశనం చేసి, యువతకు అవకాశాలు లేకుండా చేశారు అని ఘాటు గా స్పందించారు. కూటమి ప్రభుత్వం లక్ష్యం ఒకటే ప్రతి యువకుడికి ఉద్యోగం, ప్రతి కుటుంబానికి భరోసా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర గా మారబోతుంది అని, లాజిస్టిక్స్‌లో ఆదర్శ రాష్ట్రం, పరిశ్రమల్లో పెట్టుబడుల కేంద్రం, ఉద్యోగాల్లో యువతకు చిరునామాగా నిలుస్తుంది అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

విశాఖ ఉక్కులో పని చేస్తున్న నిర్వాసితులను తొలిగించడకుండా కొనసాగించాలని .

స్టీల్ ప్లాంట్‌లో 50 శాతం ఉపాధి ఉక్కు నిర్వాసితులకు కాంట్రాక్టు కార్మికులుగా కల్పించాల్సిదేనని స్పష్టం చేశారు. సింగిల్ విండో పద్ధతిలో ఏ కాంట్రాక్టర్ అయినా సరే, పాత కాంట్రాక్టు కార్మికులను తప్పనిసరిగా కొనసాగించాలనే నిబంధన పాటించాలని ఆయన హెచ్చరించారు...స్టీల్ ప్లాంట్ ప్రక్షాళనలో భాగంగా యాజమాన్యం చేపడుతున్న సింగిల్ విండో కాంట్రాక్టర్ విధానానికి ప్రభుత్వం వ్యతిరేకత కాదని స్పష్టం చేశారు. గతంలో కొంతమంది కాంట్రాక్టర్లు, అధికారులు, కార్మిక నేతల కుమ్మక్కుతో లేని 2 వేల మంది కాంట్రాక్టు కార్మికుల పేర్లను చూపించి జీతాలు దోచుకున్నారని, బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత ఈ అవకతవకలు బయటపడ్డాయని తెలిపారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పుడు పేర్లను తొలగించడం జరిగిందన్నారు. స్టీల్ ప్లాంట్‌లో నిర్వాసితులు చాలాకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఉపాధి భరోసా పొందేంత వరకు కాంట్రాక్టు విధానంలో ఉపాధి కల్పించాల్సిందేనని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు... స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 1998లో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా తెలుగుదేశం పార్టీ కృషి చేసింది..అలాగే 2025లో ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కృషి చేస్తుందని తెలియజేశారు.. గతంలో వెయ్యిమంది కాంట్రాక్టులు ఉండేవారు అని, ప్లాంట్ పై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకొంటున్నారని అన్నారు.. దీనిని ప్రైవేటీకరణగా చిత్రీకరించడం తప్పుడు ప్రచారం మాత్రమేనని అన్నారు. గుత్తేదారులు ఈ అంశాన్ని గుర్తుంచుకొని సింగిల్ విండో పద్ధతిలో నిర్వాసితులు, సీనియర్ కాంట్రాక్టు కార్మికులను కొనసాగించాల్సిందేనని గట్టిగా పల్లా హెచ్చరించారు.

ఉక్కు %-% ఐటీ %-% లాజిస్టిక్స్ మూడు స్తంభాలపై స్వర్ణ ఆంధ్ర విశాఖపట్నం ఐటీ హబ్‌గా, అనంతపురం ఏరోస్పేస్ హబ్ గా, కర్నూలు డ్రోన్ హబ్‌గా, అమరావతి దేశ గర్వకారణ రాజధానిగా అవతరిస్తున్నాయి. పరిశ్రమలు, లాజిస్టిక్స్, ఉద్యోగాలు ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చూపుతున్న దిశలో రాష్ట్రం స్వర్ణ యుగం వైపు దూసుకెళ్తోంది అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## జలపాతాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ %డ% జిల్లా కలెక్టర్..





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్. 16.పెన్ పవర్.** మండలం లో గల తాడికొండ గ్రామ సమీపంలో ఉన్న మొగనాలి(తాడికొండ) జలపాతాన్ని పర్యాటకుల సందర్శన కోసం గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మరియు జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యే కలెక్టర్ కు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం జలపాతానికి సమీపంలో ఉన్న వనదేవతకి పూజలు నిర్వహించి.పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కాఫీ అండ్ ఫాస్ట్ ఫుడ్ షాప్ ను ప్రారంభించారు. జలపాతంలో ఉన్న ప్రకృతి అందాలను వీక్షించారు. ప్రభుత్వ విప్ మరియు కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ఉన్న సహజ సిద్ధ జలపాతాలని అభివృద్ధి చేయడం జరుగుతుందని,దానిలో భాగంగా ఈరోజు మొగనాలి(తాడికొండ) జలపాతాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.జలపాతాన్ని చూడడానికి వచ్చే పర్యాటకులకు కోసం తాడికొండ గ్రామం నుండి జలపాతం వరకు వెళ్లే విధంగా బైక్ రైడర్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జలపాతం వద్ద పర్యాటకుల కోసం మరిన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు,ఏఎంసీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు నిమ్మక సింహాచలం.మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్,ఎంఈఓ చంద్రశేఖర్,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,తహసిల్దార్ శేఖరం, ఐటిడిఎ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యాసంస్థల్లో మరో మైలురాయి

- ఇన్ఫోసిస్‌లో 228 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,అక్టోబరు 16** దువ్వాడ విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అటానమస్, దువ్వాడ కళాశాల మరోసారి విశేషమైన ప్లేస్‌మెంట్ ఫలితాలను నమోదు చేసింది. ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో మొత్తం 228 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎంపిక కావడం ద్వారా విజ్ఞాన్ విద్యాసంస్థలు తమ ప్రతిభను మరోసారి చాటుకున్నాయి. ఎంపికైన విద్యార్థులు సిస్టం ఇంజనీర్ రోల్ కి 3.6 లక్షల వార్షిక వేతన ప్యాకేజీ ఎల్ పి ఏ తో ఉద్యోగ అవకాశాలు పొందారు. విద్యార్థుల భవిష్యత్తు దిశగా విజ్ఞాన్ ఎల్లప్పుడూ కృషి చేస్తూ వస్తోంది. పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు వ్యక్తిత్వాభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మాక్ ఇంటర్వ్యూలు, కోడింగ్ వర్క్‌షాపులు, రియల్‌టైమ్ ప్రాజెక్టులు మరియు పరిశ్రమ ఆధారిత సెమినార్లు విద్యార్థుల కెరీర్ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించాయి.ఈ సందర్భంగా విజ్ఞాన్ సంస్థ చైర్మన్ డాక్టర్ లావు రతయ్య గారు మాట్లాడుతూ, “ఇన్ఫోసిస్ వంటి అంతర్జాతీయ ఐటీ సంస్థలో 228 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎంపిక కావడం విజ్ఞాన్‌కు గర్వకారణం. ఈ విజయం విద్యార్థుల కృషికి, అధ్యాపకుల అంకితభావానికి మరియు సంస్థ అందిస్తున్న నాణ్యమైన విద్యా, శిక్షణా విధానాలకు ప్రతీక. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి ప్లేస్‌మెంట్ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఆశీర్వదిస్తున్నాను అన్నారు.

ఈ సందర్భంగా కళాశాల రెక్టర్ డాక్టర్ వి. మధుసూదన రావు ,ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సుధాకర్ మాట్లాడుతూ విజ్ఞాన్ విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాదు. పరిశ్రమలో అవసరమైన సాంకేతిక జ్ఞానం, ప్రాక్టికల్ స్కిల్స్ మరియు నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించడం ప్రధాన లక్ష్యం. ఇలాంటి ఫలితాలు విజ్ఞాన్ విద్యా నాణ్యతకు నిదర్శనం అన్నారు.డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ బోడె ప్రసాద్ మాట్లాడుతూ, “ప్రతి విద్యార్థిని పరిశ్రమకు సిద్ధం చేయడమే ధ్యేయం అన్నారు ఇన్ఫోసిస్‌లో 228 మంది ఎంపిక కావడం విజ్ఞాన్‌లోని సమగ్ర శిక్షణా విధానం ఎంత బలంగా అమలవుతోందో చూపిస్తోంది అన్నారు.

ఈ సందర్భంగా విజ్ఞాన్ యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు పరస్పరం అభినందనలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు. విజ్ఞాన్ విద్యార్థులు ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు పొందడం ద్వారా రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో విశాఖపట్నం ప్రతిష్ఠను మరింత ఎత్తుకు చేర్చారు.

## విద్యార్థుల్లో లక్ష్యసాధన దిశగా దారితీర్చే స్ఫూర్తి అవసరం



- వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్
- కేఎల్ విశ్వవిద్యాలయం బి.ఏ,ఐ.ఏ.ఎస్
- విద్యార్థుల బృందం వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయం సందర్శన

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16** :విశాఖపట్నం: దేశీయ అధ్యయన యాత్రలో భాగంగా కేఎల్ విశ్వవిద్యాలయం బి.ఏ,ఐ.ఏ ఎస్. విభాగానికి చెందిన విద్యార్థులు గురువారం విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి సంస్థ (వి.ఎం.ఆర్.డి.ఏ) కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ని మర్యాదపూర్వకంగా కలుసుకుని, నగర అభివృద్ధి, ప్రజా సదుపాయా ల ప్రణాళిక, పర్యాటకాభివృద్ధి, మౌలిక వసతు ల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.

విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు చైర్మన్ ప్రణవ్ గోపాల్ సమగ్రమైన సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి. దాన్ని సాధించేందుకు కృషి చేయడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ పురోగతికి కూడా దోహదం చేయవచ్చు, అని సూచించారు.

తదనంతరం విద్యార్థులు వి.ఎం.ఆర్.డి.ఏ వివిధ శాఖలను సందర్శించి, నగర ప్రణాళికా విధానాలు, మౌలిక వసతుల రూపకల్పన విధానాలను సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో కేఎల్ విశ్వవిద్యాలయం బిఏ%-%ఐఏఎస్ విభాగాధిపతి డాక్టర్ కె. అమూల్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ జి. హేమచంద్ర, జ్యోతి, అలాగే జనసేన నాయకులు డాక్టర్ మద్రివేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల నగర్ లో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం



**కూర్మన్నపాలెం: పెన్ పవర్, అక్టోబర్ 16** మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ఆర్ హెచ్ సి వడ్లపూడి శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో డ్వాక్రా సంఘం మహిళలతో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని అన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని ఇంటింటికి వెళ్లే కరపత్రాలు పంచి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు విజయరామరాజు, జనసేన అధ్యక్షులు సిరిసపల్లి కనకరాజు,రాజన్ రాజు, బొండా లక్ష్మి,ఆనంద్ కుమార్, ద్రోణద్రి అప్పలనాయుడు,శిరసపల్లి అప్పలరాజు,కర్రి కృష్ణ, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, కోరుకొండ శ్రీధర్,నాగేశ్వరావు, సునీల్,సన్యాసిరావు,మడక రాజు,బొండా అప్పలనాయుడు డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో అంగన్వాడీల 8 వ రాష్ట్రీయ మాసం ముగింపు కార్యక్రమం....

- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్వాడీల పాత్ర కీలకమైనది...
- తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ.....





**నాతవరం, పెన్ పవర్ (అక్టోబర్ 16):** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్వాడీల పాత్ర చాలా కీలకమైనదని టిడిపి సీనియర్ నాయకులు,తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎనిమిదోవ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు కార్యక్రమం గొలగొండ ఐసిడిఎస్ పిఓ గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కనక సత్యనారాయణ,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్య చంద్ర,ఎస్సి మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు,ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేముడు,ఎంపీడీవో కే.సత్య శ్రీనివాస్ హాజరై గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని,బాల్యదశ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని,శిశు పోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ పిఓ గౌరీ మాట్లాడుతూ అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని స్కూలు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని,పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ బహుమతులను కూడా ఈ ముగింపు కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు చేతుల మీదుగా అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్, ఎంఈఓ-2 కామిరెడ్డి వరహాలు బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిలిలో వైఎస్సార్‌సీపీ విస్తృత సమావేశం





కోటి సంతకాల సేకరణ విజయవంతం చేయాలని చిన్న శ్రీను పిలుపు

**భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 16 :** భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఉమ్మ డి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివా సరావు చిన్న శ్రీను గురువారం ఆనందపురం మండలం జెడ్పిటిసి కోరాడ వెంకటరావు స్వగృహంలో జరిగిన వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు.
సమావేశంలో మాట్లాడుతూ చిన్న శ్రీను కార్యకర్తలను ఉద్దేశించి "కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాపాలనను మరచిపోయి దోచుకోవడమే పనిగా చేసుకుం టోంది. పేదలకు విద్య, వైద్యం అందుబాటులో లేని దుస్థితి నెలకొంది," అని తీవ్రంగా విమర్శిం చారు. అలాగే ఆయన పేర్కొన్నారు, ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరంగా మార్చ డం వల్ల పేదవాడికి వైద్యం అందని ద్రాక్ష అవు తోంది. రైతులు ఊరియా వాడితే క్యాన్సర్ వస్తుందని, మద్యం తాగితే ఆరోగ్యంగా ఉంటా రని చెప్పే చంద్రబాబు విధానం రాష్ట్రానికి అపమానం. నకిలీ మద్యం తయారీలో కూడా అవినీతి అల్లుకుపోయింది. ఈ స్థితిని ప్రజలు గమనించాలి, అని చిన్న శ్రీను అన్నారు.
అదేవిధంగా మద్యం పై విమర్శలు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, జెడ్పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకటరావు, గండి గుండం శ్రీను, మండల పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "రహదారి సౌకర్యం కల్పించండి మహాప్రభో"

జర్రెల కొత్తూరు గ్రామస్తుల ఆవేదన – అధికారులు స్పందించాలంటూ విజ్ఞప్తి





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ పరిధిలోని జర్రెల కొత్తూరు గ్రామస్తులు రహదారి, బ్రిడ్జి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, "మా గ్రామానికి రహదారి సౌకర్యం కోసం పలుమార్లు స్పందన కార్యక్రమాల్లో, జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లాం. కానీ ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా ఌ మా గ్రామానికి మాత్రం రహదారి రాలేదు" అని వాపోయారు. గ్రామంలో బ్రిడ్జి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ వాహనాలు గ్రామానికి చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా రోగులు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులకు తరలించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా సందర్భాల్లో సమయానికి వైద్యం అందక ప్రాణనష్టం కూడా జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. వర్షాకాలంలో వాగు ఉప్పొంగిపోవడంతో గ్రామ ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. పాఠశాల పిల్లలు కూడా బ్రిడ్జి లేకపోవడంతో ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. గృహనిర్మాణ పనులు కూడా రహదారి సౌకర్యం లేక ఆగిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. గ్రామ పంచాయతీ స్వంత నిధులతో తాత్కాలికంగా తూరలు వేసి, వాటిపై మట్టి పోసి వాహనాలు నడిచేలా మార్గం ఏర్పాటు చేశారు. కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదని, జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ అధికారులు తక్షణమే రహదారి మరియు బ్రిడ్జి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, కూటమి నాయకులు చిక్కుడు అశోక్, సంతోష్ రామచంద్రరావు, చిన్నతల్లి, వైసీపీ నాయకులు చిన్నబ్బాయి, స్వామినాధం, వార్డు మెంబర్ భగవాన్, సత్తిబాబు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థుల సతశాతం ఫలితాలు కోసం గ్రామాలు సందర్శన



**పద్మనాభం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** పద్మనాభం. మండలంలోని రెడ్డిపల్లి ఆర్.వి. పురం జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల్లో 100% ఫలితాలు తీసుకురావాలని ప్రతి గురువారం గ్రామ సందర్శన కార్యక్రమాన్ని మీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతోనూ మాట్లాడి విద్యార్థుల పరిస్థితి విద్యార్థి చదువు పై శ్రద్ధ తల్లిదండ్రులతో చర్చించి విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ధ కల్పించి 100% 10 వ తరగతిలో ఫలితాలు సాధించాలని సత్ఫలితాలు కోసం ఈ కార్యక్ర మాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.పురం హెచ్.ఎం వి.శంకర్రవు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ప్రయోజనాలే ముఖ్యమన్న టిడిపి శ్రేణులు



**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 16**
పెదగంట్యాడ ప్రాంత ప్రజలు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు, ప్రజా ప్రతినిధులుగా కార్పొరేటర్లు, కూటమి నాయకులు కూడా ప్రజల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు – పెదగంట్యాడ ప్రాంత ప్రజల పక్షాన్నే, వారి నిర్ణయమే నా నిర్ణయం – గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.
మొల్లి పెంటిరాజుడైరెక్టర్ ఎపి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్
విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి
గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి రాష్ట్రంలో అనేక నూతన పరిశ్రమలు వస్తున్నాయని, దీనివలన రాష్ట్ర పారిశ్రామికంగా అభివృద్ధి అభివృద్ధితో పాటు, అంతర్జాతీయ ఐటీ పరిశ్రమలు తో యువతకు ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని, యువత అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.
పెదగంట్యాడ ప్రాంతంలో నివాస ప్రాంతాలకు దగ్గరగా, 130 మీటర్ల దూరంలోనే, నివాస ప్రాంతాలకు దగ్గరగా అంబుజా సిమెంట్ కర్మాగారం నిర్మాణాన్ని చేపట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, గంగవరం అదానీ పోర్టు, డంపింగ్ యార్డ్, చిన్న చిన్న పరిశ్రమ వలన నిత్యం రద్దీగా ఉంటూ, విపరీతమైన కాలుష్యంతో పరిసర ప్రాంతాలన్నీ కలుషితమయ్యాయని అన్నారు.
అక్టోబర్ 8వ తారీకున జరిగిన అభిప్రాయ సేకరణలో ప్రజలందరూ స్వచ్ఛందంగా నిరసన తెలుపుతూ, ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారు. ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, గ్రామ సంఘాలు, యువకులు, మహిళలు, ముఖ్యంగా కూటమి నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం వలన ఇప్పటికి 8500 మంది నిర్వాసితులుగా, ఏ ఉద్యోగం లేక నిరుద్యోగంతో బాధపడుతున్నారు. గంగవరం పోర్టు ఏర్పడిన తర్వాత మత్స్యకారులు అంతా ఉపాధి లేక , పొల్యూషన్ బారిన పడి అనారోగ్యంతో ఆసుపత్రులు పాలవుతున్నారు. మేము రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా నిలవంగాని, నివాస ప్రాంతాలకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఈ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ , విశాఖ పార్లమెంటు సభ్యుడు భరత్ , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కి పెదగంట్యాడ ప్రాంత ప్రజలు తమ అభిప్రాయాల్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.
గాజువాక నియోజవర్గానికి చెందిన జివియంసి కార్పొరేటర్లు, కూటమి నాయకులు, ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి, ఎట్టి పరిస్థితుల్లో ఈ కర్మగార నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. త్వరలోనే గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు , జివియంసి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కూటమి నాయకుల అందరితో మాట్లాడి , ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని మీడియా సమావేశంలో తెలిపారు.
పెదగంట్యాడ అంబుజా సిమెంట్ కర్మాగారంపై వైసిపి నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లాభాల్లో ఉన్న పోర్టులో ప్రభుత్వ వాటా 10.4 శాతం 645 కోట్ల రూపాయలు కూడా పూర్తిగా అమ్మివేసి, ఈరోజు కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఒక్క రూపాయి కూడా సాయం చేయని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి , స్టీల్ ప్లాంట్ ని మేము కాపాడుతామని అనడం సిగ్గుచేటు అని ప్రజలందరూ, ముఖ్యంగా యువత గమనిస్తున్నారని అన్నారు.
విశాఖ విమల విద్యాలయం పాఠశాలలను కూడా పల్లా శ్రీనివాసరావు చొరవ చూపించి వాటిని ప్రభుత్వ పాఠశాలలుగా మార్చేందుకు , రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారితో చర్చలు జరిపి, స్టీల్ ప్లాంట్ మేనేజ్మెంట్ తో కూడా ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారని, వాటిని ప్రభుత్వ పాఠశాలలుగా మార్చేందుకు అతను కృషి చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గాజువాక తెలుగుయువత అధ్యక్షుడు మనాపురం గణపతి, ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, సభ్యులు తుంపాల రమేష్, సాయి, ఈశ్వరరావు, కిరణ్, ఊరుకూటి అప్పలరాజు, సుధీర్ రెడ్డి, టేకేటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ లోన్ యాప్స్‌పై అప్రమత్తత: గూడెం కొత్త వీధిలో సైబర్ క్రైమ్ అవగాహనా ర్యాలీ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధిలో గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌ల గురించి ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక నివాసులు మరియు కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ఌ ఆన్‌లైన్ లోన్ యాప్స్ వల్ల ప్రాణానికి కూడా ముప్పు ఉందన్న అంశాన్ని ప్రజలకు ఆవేదనతో వివరించారు. ముఖ్యంగా ఎలాంటి పరిస్థితుల్లోనైనా అనిశ్చితమైన లోన్ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని, ఆ యాప్స్ ఇన్స్టాల్ చేస్తే ఫోన్‌లో ఉన్న ఫ్యామిలీ ఫోటోలు, ఫోన్ నెంబర్లు తదితర వ్యక్తిగత సమాచారం చోరీ అయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. అనేక బాధితులు వెల్లడించినట్లుగా, కొన్ని లోన్ యాప్స్ ద్వారా అప్పు వెనక్కి చెల్లించినప్పటికీ వాటి ద్వారా ప్రయోజనమేమీ పొందకపోగా, చిత్రాలు, సంప్రదింపు వివరాలు దోచి వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నట్లు చెప్పారు. ఎస్ఐ సురేష్ ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి ఆ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారుబీ మోసానికి గురైనవారు తక్షణమే సహాయం పొందేందుకు 1930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ర్యాలీ సమయంలో సైబర్ సేఫ్టీపై తత్సంబంధి సూచనలు కూడా పంచుకున్నారు ఌ తెలియని లింకులు నొక్కవద్దు, అప్రమేయఆప్స్‌కు అనుమతులు ఇవ్వవద్దు. మరియు అనుమానాస్పద పరిస్థతుల్లో పోలీసులను సంప్రదించండి అని ప్రజలకు ఎస్సై సురేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 లోపు పీఎం జన్మన్ ఇళ్లు పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశాలు

లబ్ధిదారులు సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకోవాలని సూచన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 16:** గూడెం కొత్త వీధి మండల పరిధిలో పీఎం జన్మన్ హౌసింగ్ పథకానికి సంబంధించి గురువారం ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు అధ్యక్షతన హౌసింగ్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, పీఎం జన్మన్ పథకంలో లబ్ధిదారులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకొని సకాలంలో ఇళ్లు పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే హౌసింగ్ ఏఈని సంప్రదించి పరిష్కారం తీసుకోవాలి అని ఆయన సూచించారు. పీఎం జన్మన్ పథకంలో మంజూరైన అన్ని ఇళ్లు డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్షణమే ఇళ్ల పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రాంప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్లు సూరిబాబు, చిట్టి పాడల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## కె. కొడిసింగి గ్రామంలో గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన

సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపుపేట పంచాయతీ కె.కొడిసింగి గ్రామంలో స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ కూటమి నాయకులు బోండ్ల చిరంజీవి, వార్డు సభ్యులు ఇతర నాయకుల సమక్షంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి గాను కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మార్గంలో వర్షం పడితే చాలా ఇబ్బంది ఏర్పడుతుందని, ఈ రోడ్డు నిర్మాణం వలన కొంత ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సునీత ఇతర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 పై ప్రజల్లో చైతన్యం

కలెక్టర్ జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16** :జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా ప్రజలకు లభించే ప్రయోజనాలపై అవగాహన పెంచేందుకు గురువారం ప్రత్యేక బైక్ ర్యాలీని అట్టహాసంగా నిర్వహించారు. విశాఖ కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభం చేశారు.సుమారు వందకు పైగా బైక్ రైడర్లు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే నినాదాలతో నగర వీధుల్లో ప్రజల్లో చైతన్యం నింపారు. కలెక్టరేట్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆర్కే బీచ్, ది పార్క్ హోటల్ మీదుగా సాగి ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ముగిసింది.జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్.సి. హెచ్. శ్రీనివాసరావు, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ దుష్యంత్, రవాణా శాఖ అధికారులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.
యువత ఉత్సాహంగా బైకులు నడుపుతూ జీఎస్టీ ప్రయోజనాలపై ప్రజలకు సందేశం చేరవేశారు.

# వాసుపల్లి గణేష్ కుమార్ సహాయక హస్తం

లివర్ పేషెంట్‌కు రూ 5,000 ఆర్థిక సాయం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16** :దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజా సేవలో మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. లివర్, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న 31వ వార్డు గౌడ కులానికి చెందిన కనకల వీధి నివాసి కాగిత రామకృష్ణను స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించి,రూ 5,000 ఆర్థిక సాయం అందజేశారు.
ఆ వార్డు అధ్యక్షుడు దొడ్డి బాబు ఆనంద్ ద్వారా రామకృష్ణ పరిస్థితి తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ వెంటనే స్పందించి, తన సొంత నిధులతో సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పి ప్రోత్సహించారు.నియోజకవర్గంలో పేదలకు మెడికల్ సాయం, విద్యా సహాయం, ఆర్థిక దానం వంటి కార్యక్రమాలతో వాసుపల్లి గణేష్ కుమార్ ఇప్పటికే ఒక విశ్వసనీయ బ్రాండ్‌గా నిలిచారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల తో కలిసి, ప్రజల కోసం సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన తరచూ చెబుతూ ఉంటారు. పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తూనే, మరోవైపు సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువ అవుతున్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ వార్డు అధ్యక్షుడు పెంటకోట నాగరాజు, జిల్లా స్టూడెంట్ విభాగం జనరల్ సెక్రటరీ మోహన్, కోదూరు కనకరాజు, పెంటకోట బాబూరావు, నాయుడు, గంటా శ్రీను, రాము మాస్టర్, దినేష్, మహేష్, కనకులు, కొండ రామ, దుర్గ, సంతోష్ సెంట్రల్ పార్క్, అరుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.
ప్రజా సేవకు ప్రతీకగా మారిన వాసుపల్లి గణేష్ కుమార్ సహాయక హస్తం ఎల్లప్పుడూ ముందుంటుంది!

# పంచాయతీ సమస్యలు పై కూటమి నాయకులు వినతి.



**గుమ్మలక్ష్మీపురం. అక్టోబర్ 16.పెన్ పవర్.** మండలంలోగల గొయిపాక, బీరుపాడు,పంచాయతీ గ్రామాలలో వున్న పలు సమస్యలపై కూటమి నాయకులు కురుపాం నియోజకవర్గం %ఽ% ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కూటమి నాయకులు సమస్యలపై మాట్లాడుతూ.గొయ్యిపాక పంచాయతీ కుంతేసు,రసాబడి.గ్రామాకు లింక్ రోడ్లు,వీధి సీసీ రోడ్లుమరియు డ్రైనేజీల సమస్యలు వున్నాయని ముఖ్యంగా గోయపాక పంచాయతీలో గండపాక టంకు ఎస్టి గురిపాక గ్రామాల్లో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని అన్నారు.ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు.ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు.శరత్ కుమార్.పీ ప్రభాకరావు.ఎమ్ సెనికుమారు.కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలు పెంపొందించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలి





జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16** :యువత జీవితంలో స్పష్టమైన లక్ష్యం పెట్టుకుని దాని సాధన కోసం కష్టపడి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. కృష్ణా కాలేజీలో సెట్విస్, ఎన్వైకె ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన యువజనోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు.జీవితంలో విజయం సాధించాలంటే కష్టపడక తప్పదని, కష్టపడి సంపాదించిన విజయమే దీర్ఘకాలం నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ, బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలని, సమాజానికి భారంగా కాకుండా మార్పు తీసుకొచ్చే వ్యక్తులుగా నిలవాలని యువతను ఆహ్వానించారు.
చదువుతో పాటు కళలు, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. తాత్కాలిక మరియు దీర్ఘకాలిక లక్ష్యాలు పెట్టుకుని వాటిని సాధించేందుకు ఒకే దిశగా కృషి చేయాలన్నారు. మంచి చేతిరాత అలవరుచుకోవడం, పత్రికలు%-%పుస్తకాలు చదవడం, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడం వంటి అలవాట్లు జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జరిగిన వివిధ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సెట్విస్ సీఈవో కవిత, యూత్ ఆఫీసర్ మహేశ్వరరావు, కృష్ణా కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్న అధికారులు





- సరెనెంబర్ ఒకచోట నిర్మాణం మరోచోట
- టౌన్ ప్లానింగ్ , సచివాలయం సిబ్బంది తీరుపై మండిపడుతున్న స్థానికులు

**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 16**:పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేదు.సంబంధిత శాఖ అధికారులు లోపాయి కారి ఒప్పందాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంది మహా విశాఖ నగరపాలక సంస్థ జోన్ 6 , 71 వ వార్డు దత్త సాయి నగర్, చిన గంట్యాడ లో బి ఎ నెంబర్ 1086/17 57/బి/జెడ్ 6/సిడిఏ/2025. సర్వే నంబర్ నెంబర్ 72/4 జి ప్లస్ వన్ అని అని పర్మిషన్ తీసుకొని మరొక సర్వేనెంబర్ 72 /5 అక్రమ నిర్మాణం చేపట్టడం అధికారులు అండగా నిలబడటం విశేషం. ప్రభుత్వ స్థలం ఇండస్ట్రియల్ పరిధిలో ఉన్న స్థలం, గడ్డ స్థలంలో గృహ నిర్మాణానికి ఏ విధముగా పరిమిషన్ ఇచ్చారని పలువురు నిలదీస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపడుతూ అజమాయిషీ చేయడమేమిటని పలువురు అధికారులను నిలదీస్తున్నారు. సంబంధిత అక్రమ నిర్మాణదారుడుపై కఠిన చర్యలు తీసుకుని నిర్మాణ స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ప్రభుత్వాదాయానికి గండి కొట్టిన అధికారులు , ప్రజలను గాని తీవ్రంగా శిక్షిస్తామని, ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతామని గతంలో స్థానిక శాసనసభ్యుడు ,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హెచ్చరించడం జరిగింది. స్థానికంగా ఇటువంటి సంఘటనలో చోటు చేసుకోవడంతో కూటమి ప్రభుత్వం చర్యలు ఏ విధంగా ఉండబోతాయోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# రసాభాసగా ముంచంగిపుట్టు సర్వసభ్య సమావేశం




వివిధ శాఖలపై నివేదికను ప్రజాప్రతినిధుల ముందు ఉంచిన సంబంధిత అధికారులు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 16.**మండలంలో గల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన గురువారం రసాభాసగా సాగాయి. మండలంలో గల వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను ప్రజాప్రతినిధులు మధ్య ఉంచారు. ముఖ్యంగా విద్యాశాఖ పై చర్చలో విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలో నూతనంగా 66 మంది పాట్లీలు వచ్చారని, మండలంలో 99 శాతం పాఠశాలల్లో ఉపాధ్యాయులు నియమితులయ్యారు అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కు సంబంధించి ఏపీఓ మాట్లాడుతూ.. ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను సభ ముందు ఉంచగా దాలేా ఎంపిటిసి మల్లికార్జున స్పందిస్తూ ఐదు సెంటీమీటర్ల సిల్వర్ మొక్కల పంపిణీ వల్ల ప్రజలకు ఉపయోగకరంగా లేదన్నారు. కొంతమంది మొక్కలు పంపిణీ చేసినప్పుడు రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వనగుమ్మ పంచాయతీలో చిన్న మొక్కల పంపిణీ వల్ల మొక్కలు చనిపోతున్నాయి వైస్ ఎంపీపీ భాగ్యవతి అన్నారు. వైస్ ఎంపీపీ 1 సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం అధికారులు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని, మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గిరిజన ప్రాంతంలో రిజర్వేషన్ లేకపోవడం వల్ల యువత భవిష్యత్తు మొక్కల మీద ఆధార పడాల్సి వస్తుందన్నారు. సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. రైతులకు ఏ మొక్కలు అవసరమో అవి పంపిణీ చేయాలని, సిల్వర్ నేరేడు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో నర్సరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన నివేదికలపై సభ్యులు స్పందిస్తూ.. రోడ్డు విస్తరణ చేపట్టాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. రెవిన్యూ శాఖ సంబంధించిన నివేదికపై లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ.. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యంతో భూ సమస్యలు మండలంలో అధికంగా ఉందన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి 64 ఎకరాలు అన్యాక్రాంత మవుతుందని, ఒక్కొక్క భూమికి ఐదు ఆరుగురు చొప్పున ఎల్పిసిలు మంజూరు చేశారని అధికారులపై సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో 13 గ్రామాలకు 370 పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందని రెవిన్యూ అధికారి తెలిపారు. మండల వ్యాప్తంగా 14,631 స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే భూ సమస్యలు పెరుగుతున్నాయి అన్నారు. దానిమీద అధికారులు దృష్టిసారించాలని సూచించారు. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కి సంబంధించి అల్లూరి జిల్లాలో ప్రకృతి వ్యవసాయం జిల్లాగా చేయాలనేదే తమ లక్ష్యమని సభ ముందుకు తీసుకురాగా, సభ్యులు స్పందించి భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వెలుగు ఏపీఎం కళావతి మాట్లాడుతూ.. మండలంలో 70 కుట్టుమిషన్లు వచ్చాయని, అవి వివిధ పంచాయతీలకు పంపిణీ చేసి వాటి ద్వారా మహిళలకు శిక్షణ అందిస్తామన్నారు. 2016 - 17 సంవత్సరంలో గొర్రెలు మేకలు కొరకు ప్రభుత్వం 6 కోట్లు మంజూరు చేసిందని, అవి లబ్ధిదారుల వద్ద నుండి కోటి రూపాయలు మాత్రమే రెక్వర్ చేసినట్లు సభ ముందు ఉంచారు. గృహ శాఖ సంబంధించి ఏఈ మాట్లాడుతూ.. పీఎం జన్మన్ గృహాలు డిసెంబర్ నెలలో ఒక పూర్తి చేయాలని, లబ్ధిదారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేసేలాగున ప్రజాప్రతినిధులు సహాయం చేయాలని కోరారు. త్వరలోనే జనరల్ కోటలో గృహాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు వారి యొక్క నివేదికలను సభ ముందు ఉంచగా కొన్ని శాఖలపై అధికారులు ప్రజాప్రతినిధుల మధ్య రసాభాసాగా చర్చలు కొనసాగాయి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని అధికారులను ప్రజాప్రతినిధులు సూచించారు. గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కే ధర్మారావు, అరకు మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పరిపాలన అధికారి వి సూర్యనారాయణ మూర్తి, వైస్ ఎంపీపీ 1 పాటు బోయిన సత్యనారాయణ, వైస్ ఎంపీపీ 2 భాగ్యవతి, సర్పంచులు ఎంపిటిసిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రవరం హైడ్రో ప్రాజెక్టులకు జీఓలు వెనక్కి తీసుకోండి.

నల్ల బ్యాడ్జీలు కళ్లకు కట్టుకొని గో బ్యాక్ మోదీ నరేంద్ర మోదీ



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 16:-** చింతపల్లి మండలం ఎర్రవరం గ్రామంలో గురువారం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బాధిత గిరిజనులతో కలిసి పేకార్డులు. నల్ల బ్యాడ్జీలు కళ్లకు కట్టుకొని గో బ్యాక్ మోదీ నరేంద్ర మోదీ గో బ్యాక్,జీవోలు రద్దు చేయాలి అంటూ నినాదాలు చేశారు. 5వ షెడ్యూల్ భూభాగమంతా ఆదివాసులదేనని, హైడ్రల్ పవర్ ప్రాజెక్టులు,గిరిజన భూములను బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరిచ్చారని ప్రశ్నిస్తూ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మండిపడ్డారు.

ప్రభుత్వం విడుదల చేసిన 2, 13, 51 జీవోలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్ భూభాగం అంతా ఆదివాసులదేనని నల్ల రిబ్బన్లు కళ్లకు కట్టుకొని, ప్లేకార్డులు చేత పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ. 1995లో సమత స్వచ్ఛంద సంస్థ, టాటా-బిర్లా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, గిరిజన భూములపై చట్టపరమైన అధికారం గవర్నర్, రాష్ట్రపతులకు తప్ప పరిపాలనా ప్రభుత్వాలకు లేదని స్పష్టంగా పేర్కొంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆ తీర్పును విస్మరిస్తూ బడా కంపెనీలకు గిరిజన భూములను అప్పగించడానికి జీవోలు జారీ చేస్తోంది. ఇది గిరిజన హక్కులపై దాడి. అని తీవ్రంగా విమర్శించారు.

గిరిజనుల భూములను కాపాడేందుకు తాము నల్ల రిబ్బన్లు కళ్లకు కట్టుకొని నిరసన తెలియజేస్తున్నామని, ప్రభుత్వాలు చట్టాలను చూడకుండా చాటు మాటున జీవోలు ఇస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాని, నవయుగ, శ్రీ శిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ప్రాజెక్టులతో 250 గ్రామాలు, సుమారు 50 వేల మంది గిరిజనులు భూహీనులయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి గిరిజనుల పోరాటం సీమకుట్టినట్టు కనిపించడం లేదని, అవసరమైతే విజయవాడలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని హెచ్చరించారు. రేపు జరగనున్న.చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిరిజనులను పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కో-కన్వీనర్లు గూడెపు రాజు, వెంకటేశ్వర్లు, కృష్ణరాజు, గోపి, చిన్నరాజు, అలాగే పరిసర గ్రామాల గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 16:-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక హాస్పటల్ డాక్టర్ సాహితి ఎండి అనస్థీషియా ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు అత్యవసర పరిస్థితులలో

సి పి ఆర్ ప్రక్రియ ఏ విధంగా చేయాలో వివరించారు ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి అధ్యక్షత వహించారు. సిపిఆర్ పై అవగాహన పెంచుకొని అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా సిపిఆర్ సేవలను అందించాలని సూచించారు సిపిఆర్ ఏ విధంగా చేయాలో విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు అకస్మాత్తుగా పడిపోయిన వారిని ఏ విధంగా సిపిఆర్ చేయాలో వివరించారు ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 34 వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**అల్లిపురం,అక్టోబరు16(పెన్ పవర్)** జీవీఎంసీ 34 వార్డు పరిదిలోని కొబ్బరితోట,ఈతపేట ప్రాంతంలో 26లక్షల వ్యయంతో యూజీడీ మరియు పైపులైన్ల నిర్మాణపనులకు గురువారం ఆయాప్రాంతాల్లో దక్షిణ ఎమెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్థానిక జనసేన వార్డు అధ్యక్షుడు నీలం రాజు ఆధ్వర్యంలో ఎ స్థానిక టీడీపీ నాయకులు వాసుపల్లి రాంకుమార్, వార్డు కార్పొరేటర్ తోటపద్మావతి తదితరులు కొబ్బరి తోటలో 13లక్షల అంచనా వ్యయంతో పెండింగ్ యూజీడీ పనులు, ఈతపేటలో 13లక్షల వ్యయంతో పైపు ఎ లైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నీలంరాజు,స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నా

# ఫర్టిలైజర్ పరిశ్రమలో భద్రతకు కొత్త మైలురాయి





ఘనంగా విశాఖపట్నంలో ఎఫ్.ఏ.ఐ వర్క్‌షాప్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 16 :**ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్. ఏ.ఐ) ఆధ్వర్యంలో, కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సాంకేతిక సహకారంతో నిర్వహించిన "ప్రాసెస్ సేఫ్టీ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ ఇన్ ఫర్టి లైజర్ ఇండస్ట్రీ" అనే మూడు రోజుల వర్క్‌షాప్, అక్టోబర్ 13 నుండి 15 వరకు విశాఖపట్నంలోని హోటల్ పామ్ బీచ్‌లో విజయవంతంగా జరిగింది.దేశవ్యాప్తంగా 28 ఫర్టిలైజర్ సంస్థల నుండి సు మారు 60మంది సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొన్న ఈ వర్క్‌షాప్, ఫర్టిలైజర్ పరిశ్రమలో భద్రతా ప్రమా ణాలను మరింతగా బలోపేతం చేసే దిశగా మ రో ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

జిల్లా కలెక్టర్ ప్రసంశ

ఈ వర్క్‌షాప్ ప్రారంభ సమావేశానికి అక్టోబర్ 14న ఉదయం 10 గంటలకు విశాఖపట్నం జి ల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, హాజర య్యారు.ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండి యా దేశవ్యాప్తంగా ప్రాసెస్ సేఫ్టీ, రిస్క్ మేనేజ్ మెంట్ పై చేస్తున్న కృషిని ఆయన అభినందిం చారు.

"ఇలాంటి జ్ఞాన%-%పంపిణీ వేదికలు ప్రమాదావహ పరిశ్రమల్లో రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేస్తాయి," అని ఆయన పేర్కొన్నారు.

అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా లాట్ ఆధారిత సెన్సార్లను ఉపయో గించి రియల్ టైమ్ కండిషన్ మానిటరింగ్ చేయడం, కఠినమైన భద్రతా నియమాలను పాటించ డం ద్వారా పరిశ్రమల్లో ప్రమాదాలను గణనీ యంగా తగ్గించవచ్చని సూచించారు.

వర్క్‌షాప్‌లో ప్రముఖుల హాజరు

ఈ కార్యక్రమంలో ఎఫ్.ఏ.ఐ డైరెక్టర్ జనరల్ ఎస్.కె. చౌధరి, ఎఫ్.ఏ.ఐ చీఫ్ (టెక్నికల్) మనీష్ గోస్వామి, కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ఇ% హెడ్ ఆఫ్ మాన్యు ఫ్యాక్చరింగ్ (ఫర్టిలైజర్ బిజినెస్) జ్ఞానసుందరం ఎం, కేఎఫ్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.కే. చోప్రా తదితరులు పాల్గొన్నారు.వీరు ఫర్టిలైజర్ పరిశ్ర మలోని తాజా సాంకేతిక మార్పులు, భద్రతా ప్రమాణాలు, రిస్క్ మేనేజ్‌మెంట్ సవాళ్లపై విలువైన ఆలోచనలు పంచుకున్నారు.

కోరోమండల్ నేతృత్వానికి ప్రశంసలు

ఈ వర్క్‌షాప్ విజయవంతానికి కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెం ట్ జ్ఞానసుందరం.ఎం నేతృత్వం కీలక పాత్ర పోషించింది.

విశాఖ యూనిట్ వైస్ ప్రెసిడెంట్ %ఇ% యూనిట్ హెడ్ సి.హెచ్. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ (ఈ. హెచ్.స్) నగరాజు డి వంటి అధికారులు సాంకేతిక సహకారం అందించి, మూడు రోజుల కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించారు.ఫర్టిలైజర్ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలను మరింతగా మెరుగుపర చాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, భద్రతా అధికారులు పాల్గొని ఆచరణాత్మక పరిష్కారా లు, ఆధునిక రిస్క్ మేనేజ్‌మెంట్ పద్ధతులపై చర్చించారు.


జిల్లా కలెక్టర్ మరియు ఎఫ్.ఏ.ఐ అధికారులు, ఈ కార్యక్రమానికి సాంకేతిక సహకారం అందిం చిన కోరోమండల్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# లబ్బూరు ఏకలవ్యలో నీటి సౌకర్యం కల్పించాలని గిరిజన సంఘ ఆధ్వర్యంలో నిరసన.





- మండల సర్వసభ్య సమావేశంలో సిపిఎం నేతలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన.
- ఎంపీడిఓ కె ధర్మారావు వినతి పత్రం అందచేసిన సిపిఎం పార్టీనేతలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 16.**మండల పరిధిలో జోలపుట్టు పంచాయతీలో గల లబ్బూరు ఏకలవ్యలో త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని సీపీఎం పార్టీ నేతలు విద్యార్థులు తల్లిదండ్రులు మండల సర్వసభ్య సమావేశంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఏం ఏం శ్రీను మాట్లాడుతూ.. ఏకలవ్యంలో విద్యార్థిని విద్యార్థులు 470మంది వసతి గృహంలో ఉండి విద్య అభ్యసిస్తున్నారని, వసతి గృహంలో త్రాగు నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం స్నానం చేయాలన్న, త్రాగాలన్న మరుగుదొడ్లుకు వెళ్లాలన్న విద్యార్థిని విద్యార్థులు చాలా ఇక్కట్లు పడుచున్నారని అన్నారు. ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాల్ సిబ్బంది పట్టించుకోలేదనీ, తీవ్ర నీటి సమస్యతో పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తల్లి తండ్రులతో ఆందోళన చేపట్టమన్నారు. ఏకలవ్య పాఠశాలలో తక్షణమే త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని, మండల ప్రజా పరిషత్ అధికారి ధర్మరావు కు వినత పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. పాఠశాలలో తక్షణమే త్రాగు నీటి సౌకర్యం కల్పించక పోతే విద్యార్థులు తల్లిదండ్రులతో ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. అలాగే త్రాగు నీటి సౌకర్యం కల్పించక పోతే ఈనెల 25న జరుగు మెగా పేరెంట్స్ మీటింగ్ రోజు తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున నిరసన చేపడతామన్నారు. సమస్య పరిష్కరించకపోతే విద్యార్థులకు ఇంటికి తీసుకెళ్తామని, నీటి సౌకర్యం కల్పించిన తర్వాత పిల్లలకు స్కూల్లో దిగబెడతామని తల్లిదండ్రులు తెలిపారు. ఎంపీడీవోను వినతిపత్రం అందించిన వారిలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్ రావు, సిపిఎం నేతలు గాసిరామ్ దొర, వైసిపి నాయకులు కొండలరావు, ఏకలవ్య ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రామదాసు, పిసా కమిటీ సభ్యులు సుబ్బారావు, నారాయణ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ కళాశాలలో 24, 25 తేదీల్లో ఎక్సెల్సియర్ వేడుకలు



**జ్ఞానాపురం,పెన్ పవర్ అక్టోబర్ 16:**విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి పరచే దిశగా అక్టోబర్ 24, 25 తేదీల్లో సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో "ఎక్సెల్సియర్%-%2025" యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ పి. డి తెలిపారు.

గురువారం ఉదయం కళాశాల ఆవరణలో ఎక్సెల్సియర్%-%2025" బ్యానర్ విడుదల అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం 2016 నుండి కళాశాల నిర్వహిస్తున్న వార్షిక విద్యార్థి ఉత్సవాలలో భాగమని ఆమె చెప్పారు. విద్యార్థినుల ప్రతిభను వెలికితీయడం, ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయంగా నిలిచే వేదికగా ఈ ఉత్సవం ఏర్పాటవుతున్నదని తెలిపారు.

ఈ వేడుకలకి కన్వీనర్‌గా డాక్టర్ సుధ, కోఆర్డినేటర్లుగా డా. పి.కె. జయలక్ష్మి, డా. సుజాత, డా. సోని, డా. ప్రవీణ్, డా. డి. కోటేశ్వరరావు, సిస్టర్ దీపాలి , ఊర్మిళ మరియు ప్రత్యూష వ్యవహరిస్తున్నారు.

ఉత్సవాలలో వివిధ కళాశాలల విద్యార్థులు ప్రాజెక్టులు, మెమరీ గేమ్ , ట్రెజర్ హంట్ , మోడల్స్, ఫొటోగ్రఫీ, పోస్టర్ ప్రెజెంటేషన్స్, వివిధ నృత్యాలు, గీతాలు, హాస్య నాటికలు, క్విజ్, మూకాభినయం, సాంస్కృతిక కార్యక్రమాలతో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొననున్నారని ప్రెస్ ఇన్‌ఛార్జ్ డా. పి.కె. జయలక్ష్మి తెలిపారు.

చివరి రోజు అక్టోబర్ 25 సాయంత్రం 4 గంటలకు ఎక్సెల్సియర్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వివరించారు.

# ఆరోగ్యకర రాజమండ్రిలో భాగంగా థీమ్ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నాం

- రూ . 50 లక్షలతో యోగ థీమ్ పార్క్ అభివృద్ధి చేసాం
- 10వార్డులో యోగ పార్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే వాసు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజల వద్దకే అభివృద్ధి తీసుకెళ్ళి, అన్ని ప్రాంతాల వారికి ఆహ్లాదం కలిగే విధంగా యోగా థీమ్ పార్క్ ప్రారంభించామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. త్వరలో మ్యూజిక్ థీమ్ పార్క్ ను ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక 10వ వార్డు, మోడల్ కాలనీలో సుమారు రూ. 50 లక్షలతో యోగా థీమ్ తో ఆధునికరించిన యోగానంద స్వామి పార్కును ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి నాయకులు, కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కల్సి గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ సుమారు రూ 40లక్షలతో యోగ థీమ్ పార్క్ అభివృద్ధి చేశామన్నారు. నగరంలో రానున్న థీమ్ బేస్డ్ పార్బ్ లో యోగా పార్క్ ఒకటన్నారు. ఎన్నికలకు ముందు "ఆరోగ్య రాజమండ్రిని" నిర్మిస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగా పార్కుల న్నింటినీ అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. యోగ పార్కులో ఆదిగురు శ్రీ పతంజలి విగ్రహాన్ని ప్రతిష్టించి, పతంజలి ధ్యాన మందిరంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. చుట్టూ వెల్నెస్ ట్రాక్ ఏర్పరచామని, ఇది ఏపీలో ఉన్న ఏకైక వెల్నెస్ ట్రాక్ పార్క్ గా ఎమ్మెల్యే వాసు అభివర్ణించారు.

వాకింగ్ ట్రాక్ కి 40 రకాల ఔషధ మొక్కలతో 12వేల మొక్కలను ఏర్పాటుచేశామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇవి ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. వెల్నెస్ పార్క్ ని మ్యాచ్ ఆయేవిధంగా భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున షెడ్డు వేయిస్తామని ఎమ్మెల్యే వాసు ప్రకటించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఆయుర్వేద మొక్కలు, పతంజలి విగ్రహం ఏర్పాటుచేస్తూ యోగ పార్క్ అభివృద్ధి చేయడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, బొమ్ముల దత్తు, వై శ్రీను, జామి సత్యనారాయణ, రేలంగి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి శాంతి కళ్యాణం.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 16:**మండల కేంద్రమైన ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత జనార్ధనస్వామివారి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు గురువారం ఆలమూరు గ్రామ వాస్తవులు చిలకమర్తి శ్రీనివాస్ దంపతుల ద్వితీయ కుమారుడు చిలకమర్తి వెంకట సంతోష్ సాయిదత్త దంపతులుచే శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు కె.వి.ఎస్ ప్రభాకరాచార్యులు, సాయి భగవాన్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదోక్తంగా, అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు.కార్యక్రమంలో చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, కార్య నిర్వహణధికారి బి.నరేంద్ర కుమార్, పాలకమండలి సభ్యులు బొబ్బా రాంబాబు,చిన్నం సుబ్బలక్ష్మి, దిభాష్యం సత్యలక్ష్మి, సబ్బవరపు రాయమ్మ, అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణ, కట్టా శ్రీనివాస్, కొప్పాడి జయ బాబు, దారాదుర్గ భవాని, భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎన్నికైన సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- కొత్తపేట డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీలో కముజు శ్రీను, కొమ్మర శ్రీనివాసుకు చోటు





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 16:**కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు గర్వకారణంగా, స్థానిక యువ నాయకులు కముజు శ్రీను (కొత్తపేట గ్రామం)కొమ్మర శ్రీనివాసు (మెర్లపాలెం గ్రామం) డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ నియామకంతో నియోజకవర్గం మొత్తం ఆనందభరిత వాతావరణంలో మునిగిపోయింది.

ఈ సందర్భంగా, ఎన్నికైన సభ్యులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వారిని ఆప్యాయంగా ఆహ్వానించి, శాలువ కప్పి సన్మానించారు.

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ %–%సమాజానికి అంకితభావంతో పనిచేసే యువతే విజిలెన్స్ కమిటీల్లో ఉండాలి. ప్రజా సమస్యలను సమయానికి గుర్తించి, పారదర్శకతతో పరిష్కరించడంలో ఈ కమిటీ కీలకపాత్ర పోషిస్తుంది. కముజు శ్రీను, కొమ్మర శ్రీనివాసు లాంటి సేవాభావం కలిగిన నాయకులు సభ్యులుగా రావడం ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రాధాన్యత. అభివృద్ధి, శాంతి, సమాన హక్కుల దిశగా మనం కలిసి ముందుకు సాగాలి. విజిలెన్స్ కమిటీల ద్వారా గ్రామీణ స్థాయిలో అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చు, అని వ్యాఖ్యానించారు.

సభ్యులు కముజు శ్రీను, కొమ్మర శ్రీనివాసు మాట్లాడుతూ %–%ఎమ్మెల్యే ప్రేరణతో, ప్రజల సహకారంతో పారదర్శక పాలన కోసం కృషి చేస్తాము. గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాము, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యాలయం ఆవరణలో అభినందనలు, శుభాకాంక్షలతో హర్షాతిరేక వాతావరణం నెలకొంది.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి లబ్ది

### డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు




**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం అమలులో భాగంగా రవాణా, పోలీస్, కమర్షియల్ శాఖల ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో గురువారం ఆటో ర్యాలీ చేపట్టారు. స్థానిక దర్గా సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీని డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహనా సమావేశంలో తుమ్మల బాబు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో మోటార్ రంగంలో ఏ విధంగా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చో అవగాహన కల్పించారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందని, నాలుగు స్లాబులుగా ఉండే జీఎస్టీని కేంద్ర రెండు స్లాబులుగా సంస్కరించిందని అన్నారు. మనం తయారు చేసిన వస్తువుల మనమే కొనుక్కునే విధంగా ఉండాలని దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ ప్రసాద్, కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు, నిమ్మకాయల రంగనాగ్, కాకినాడ రామారావు, నూనే రామారావు, పొలమరశెట్టి సత్తిబాబు, రేలంగి వెంకట్రావు, పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గల వివిధ ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో అధిక దిగుబడి



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 16 :** రైతులు పంటలకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పెద్దాపురం ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సునీత అన్నారు. మండల పరిధిలోని చినబ్రహ్మదేవం, కొండపల్లి గ్రామాల్లో మామిడి, జీడి మామిడి తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై గురువారం అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి, జీడి మామిడి సాగు చేసే రైతులు నాణ్యమైన సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువులు వాడకంపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్, మామిడి, జీడి మామిడి, బొప్పాయి, జామ, కొబ్బరి సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, డ్రిప్ ఇరిగేషన్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మరింత సమాచారం కోసం రైతులు తమ సమీపంలో ఉన్న రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖాధికారిణి కె. సత్య శైలజ, ఏపీఎంఐపి పిడి జి.వి.వి.వి. ప్రసాద్, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అవగాహన ర్యాలీ






**రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**రంపచోడవరం రవాణా శాఖ ఆధ్వర్యంలో "సూపర్ జిఎస్టి –సూపర్ సేవింగ్" అవగాహన కార్యక్రమం గురువారం రంపచోడవరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీవో రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. రవాణా శాఖ, స్థానిక షోరూమ్ డీలర్లు సంయుక్తంగా మోటారు సైకిళ్లు, కార్లతో బైక్ అండ్ కార్ ర్యాలీ నిర్వహించారు. వాహనాలపై భారీగా జీఎస్టీ తగ్గడం వినియోగదారులకు అనుకూలంగా ఉందని, దీని వల్ల వాహనాల ధరలు మరింత అందుబాటులోకి వస్తాయని అంటూ నినాదాలు చేశారు.ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జీఎస్టీ విధానంపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ కార్యక్రమంలో షోరూం డీలర్స్ యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి-ఎంపీపీ కృష్ణారెడ్డి





**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 16:**గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సూచించారు. ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మహా కార్యక్రమం గురువారం మండలంలోని కొమరవరంలో సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు అంగన్వాడి వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఇచ్చే సలహాలు సూచనలు పాటిస్తూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారంతో పాటు స్థానికంగా లభించే పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. స్థానికంగా లభించే మునగాకు ఎన్నో పోషక విలువలు కలవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమారి ,అంగన్వాడీ వర్కర్ రామయమ్మ తదితరులు .పాల్గొన్నారు

## ప్రశాంతంగా శ్రీరంగపట్నం పిఎసిఎస్ మహాజనసభ..





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 16:** శ్రీరంగపట్నం పిఎసిఎస్ మహాజనసభ ప్రశాంతంగా ముగిసింది. రైతు సహకార సంఘం మహాజనసభ గురువారం త్రీ మెన్ కమిటీ చైర్మన్ అడపా వీరబాబు, డైరెక్టర్లు వెంకటరమణ, మంగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ సీఈవో స్వర్గీయ శ్రీనివాసరావు మూడు కోట్ల 36 లక్షల రూపాయలు అవకతవకులకు పాల్పడ్డారని ఎంక్వయిరీలో తేలిందని సీఈవో గణపతి తెలిపారు. అదే విధంగా సొసైటీకి భారమైనటువంటి రెండు గోదాములద్వారా కోట్లాది రూపాయలు భారం పిఎసిఎస్ పై పడిందని తెలిపారు. ఈ సందర్భంగా అడపా వీరబాబు మాట్లాడుతూ రైతులందరూ సహకరించాలని సంఘాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తనకాల నాగేశ్వరరావు, అడపా సుధీర్ కుమార్, మల్ల అప్పల నరసరావు రైతులు గ్రామస్తులు డిసిసిబి మేనేజర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల లక్ష్యం ఏమిటీ

**విజయవాడ, అక్టోబరు 16 పెన్ పవర్:** ఒకప్పుడు చంద్రబాబుకు అత్యంత నమ్మకమైన మిత్రుడిగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగిస్తున్నాయి. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పరకాల ప్రభాకర్ చంద్రబాబు ప్రభుత్వంలో కీలకంగానే ఉన్నారు. సలహాదారుగా పనిచేశారు. తర్వాత ఆయన ఇక రాజకీయాలకు దూరమయ్యారు. కేవలం అప్పడప్పుడు విశ్లేషణలు మాత్రమే చేస్తున్నారు. పరకాల ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త. హైదరాబాద్ లో ఉన్న పరకాల ప్రభాకర్ ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అదీ గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను ఆయన ఎత్తి చూపారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో దేశంలో ఐదు కోట్ల ఓట్లు అదనంగా లెక్కింపులో రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా 174 నియోజకవర్గాల్లో ఓట్ల శాతం పోల్ అయిన దానికంటే పెరిగితే మిగిలిన చోట్ల ఓట్ల శాతం తగ్గిందంటూ పరకాల అన్నారు. గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా పోలయిన ఓట్ల కటే ఐదు కోట్ల ఓట్లు లెక్కింపులో అదనంగా వచ్చాయని ఆయన చెప్పడం మాట అటుంచితే ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల విషయాలను కూడా ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో 49 లక్షల ఓట్లు అదనంగా కౌంటింగ్ లోకి రావడాన్ని పరకాల ప్రభాకర్ చెప్పడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అందుకే గెలిచే వాళ్లు ఓడిపోయారు.. ఓడిపోయే వాళ్లు గెలిచారంటూ కామెంట్స్ చేశారు.గత ఎన్నికల్లో వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేనలకు అధికారం దక్కింది. ఈవీఎంలో జరిగిన లోపాల వల్లనే తమకు అన్యాయం జరిగిందంటూ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ పదే పదే ఆరోపణలు చేస్తుంది. ఒంగోలులో పోటీ చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి లెక్కించాలని కోరారు. వైసీపీ నేతలకు కేవలం పదకొండు సీట్లకు మాత్రమే పరిమితం కావడంతో వారు విమర్శలకు దిగారు. ఇప్పుడు చంద్రబాబుకు ఒకనాడు సన్నిహితంగా ఉన్న పరకాల ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఈ విషయం టాపిక్ గా మారింది. పరకాల ప్రభాకర్ వద్ద ఏ ఆధారాలున్నాయన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పకపోవడం విశేషం. ఫలితాలు తారుమారు కావడానికి అధిక ఓట్లు పోలవ్వడమే కారణమని పరకాల వ్యాఖ్యలలో నిజమెంత అన్నది తేలాల్సి ఉంది.

# వైసీపీకి ఏమైంది...



**విజయవాడ, అక్టోబరు 16, ( పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతోంది? ఆ పార్టీ గత వైభవం దిశగా అడుగులు వేసే పరిస్థితి ఉందా? 2029 ఎన్నికల్లో సత్తా చాటే పరిస్థితి ఉందా? అసలు ఆ పార్టీలో ఏం జరుగుతోంది? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్షానికి పరిమితం అయింది. కానీ అనతి కాలంలోనే అధికార టిడిపికి చుక్కలు చూపించింది. కానీ ఇప్పుడు ఎందుకు ఆ పరిస్థితి లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందా? లేకుంటే టీడీపీ కూటమి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకుందా? దీనిపై బలమైన చర్చ నడుస్తోంది. అయితే అప్పటికి ఇప్పటికీ కేంద్రం వైఖరి మారింది. అదే తెలుగుదేశం కూటమికి ప్లస్సు అయ్యింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా పరిణమించింది.2014లో ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంది తెలుగుదేశం పార్టీ. అంతకుముందు బిజెపి వాజ్పేయి నేతృత్వంలో ఉండేది. ఆ తరువాత స్థానం లాల్ కృష్ణ అద్వానీ అలియాస్ ఎల్కే అద్వానీ ఉండేది. అప్పటికే చంద్రబాబు చతురత పనిచేసేది. మిగతా నేతలతో పోల్చుకుంటే చంద్రబాబు సీనియర్ కూడా. వయసు రీత్యా అటల్ బిహారీ వాజ్పేయి సీనియర్ కానీ.. క్షేత్రస్థాయిలోకి వచ్చేసరికి చంద్రబాబు అప్పటికే తనకు తాను నిరూపించుకున్నారు. ముఖ్యంగా నందమూరి తారక రామారావును అధికారానికి దూరం చేసి తాను సొంతం చేసుకున్నారు. అంతటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం 1999 ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో గెలిచారు. అందుకే చంద్రబాబుకు వాజ్పేయి తో పాటు ఎల్కే అద్వానీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ 2014లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మరోసారి ఎన్డీఏకు దగ్గరయింది కానీ.. మునుపటి బిజెపి పెద్దల మాదిరిగా చంద్రబాబును నమ్మే స్థితి లేదు. దాని పర్యవసానం అనుభవించారు చంద్రబాబు. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకుని 2024 ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి బిజెపిని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు చంద్రబాబు. అలా మూడు పార్టీల కలయికతో అద్భుత విజయం సొంతం చేసుకున్నారు.అయితే గత పరిస్థితుల దృష్ట్యా పవన్ కళ్యాణ్ బలమైన మద్దతుదారుడుగా మార్చుకున్నారు చంద్రబాబు. తద్వారా భారతీయ జనతా పార్టీని సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఎందుకంటే ఒక జాతీయ పార్టీగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీకి ప్రజా వ్యతిరేకత అనేది సర్వసాధారణం. అదే సమయంలో మిత్రుల ద్వారా బలపడాలన్నది బిజెపి వ్యూహం. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పరిమితంగా ఉంది మిత్రపక్షాల పాత్ర. అదే సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా పక్షం పెద్ద ప్రాంతీయ పార్టీలతో బలంగా ఉంది. అదే ఎన్డీఏ విషయంలో బిజెపి తర్వాత పెద్ద పార్టీగా టిడిపి ఉంది. అటు తరువాత నితీష్ నేతృత్వంలోని జెడియు, అకాలి దళ్, ఆపై దేవే గౌడ జెడిఎస్ ఉంది. అయితే ఉన్నంతలో తెలుగుదేశం పార్టీ సీనియర్. ఆపై చంద్రబాబు జాతీయస్థాయిలో మంచి నాయకుడు. అందుకే ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది.అయితే బిజెపికి సిద్ధాంతపరంగా వ్యతిరేక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్. ఆ పార్టీ పరోక్ష మద్దతు కే తప్ప.. ప్రత్యక్షంగా ఇచ్చే మద్దతుకు ప్రజలు హర్షించరు. ఆ విషయం బిజెపికి తెలుసు. అందుకే ఆ పార్టీని దూరంగా పెడుతోంది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి. కానీ జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత అవసరాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీతో మమేకం అయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అది పొలిటికల్ గా చాలా డ్యామేజ్ చేస్తోంది. 2014లో బలమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ ఉంది. 2019లో ఏకపక్షంగా అధికారాన్ని సొంతం చేసుకుంది. 2024లో డిజాస్టర్ ఫలితాలను చవిచూసింది. అయినా సరే ఆ పార్టీ ఎందుకో ఇంకా బీజేపీ అంటూ జపం చేస్తోంది. అది ఎంత మాత్రం నష్టం తప్ప లాభం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు.

# కొండకు ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి.. భారీగా ట్రాఫిక్ జామ్



**పెన్ పవర్:** ప్రకాశం జిల్లా గిద్దలూరు టు నంద్యాల హైవే ఘాటు రోడ్డులో కర్నూలు నుండి విజయవాడకు టీజీ వెంకటేష్ ఫ్యాక్టరీ నుండి కెమికల్ లోడుతో లారీ విజయవాడ బయలుదేరి వస్తుండగా గిద్దలూరు ఘాట్ రోడ్డు నందుమలుపు వద్ద గురువారం తెల్లవారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి కొండకు ఢీకొట్టింది. ఘటనలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ రోడ్డు కు అడ్డంగా నిలిచిపోయింది .గిద్దలూరు టు నంద్యాల కు వాహనాలు పోవడానికి వీలు లేకుండా లారీ ఉండడంతో సుమారు ఒక కిలోమీటర్ మేరకు వాహనాలు నంద్యాల వైపు గిద్దలూరు వైపు నిలిచిపోయాయి.


# పరకామణి పాపం ఎవరిది...

**తిరుమల, అక్టోబరు 16 పెన్ పవర్:** దేవ దేవుడి సన్నిధి. ఏడు కొండల వాడి ఖజానా. శేషాద్రివాసుడి హుండీ లెక్కించే అవకాశమే అదృష్టం. కానీ అందులో కూడా చేతివాటం ప్రదర్శించి పాపం అంటగట్టుకున్నారు కొందరు. తిరుమల తిరుపతి దేవస్థానం పరికామణి విభాగంలో జరిగిన దొంగతనం కేసు మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చింది. అప్పటి ఉద్యోగి రవికుమార్ 920 డాలర్లు కొట్టేశారని టీటీడీ విజిలెన్స్ అధికారులు ఏప్రిల్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్ అదాలత్ ముందు రవికుమార్‌తో రాజీ కుదిరింది.ఈ రాజీ నిర్ణయం చట్టపరంగా ఎంతవరకు కరెక్ట్ అన్న వివాదం మొదలైంది. ఈ చోరీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగలేదని..ఓ జర్నలిస్టు హైకోర్టులో పిటిషన్ వేయడంతో మళ్లీ చర్చ స్టార్ట్ అయింది. పరకామణి చోరీ కేసుకు సంబంధించి..ఖజానా రికార్డులు, రాజీ ఒప్పంద పత్రాలు సీజ్ చేయాలని హైకోర్టు సూచించింది. అయితే పోలీస్ అధికారులు కోర్టు ఆదేశాలను పాటించలేదని లేటెస్ట్‌గా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా పోలీస్ స్టేషన్లనే మూసివేయండి అంటూ ఘాటుగా స్పందించింది. దీంతో వెంటనే సీఐడీ అధికారులు రంగంలోకి దిగారు. పరకామణి కేసుకు సంబంధించి టీటీడీ పాలక మండలి తీర్మానాలు.. లోక్ అదాలత్‌లో రాజీ చేసిన ఫైల్స్ అన్ని పరిశీలించారు సీఐడీ అధికారులు. ఆ డాక్యుమెంట్స్ అన్నీ సీజ్ చేశారు. సీసీ పుటేజీను కూడా పరిశీలిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్ టౌన్ పీఎస్‌లో రికార్డుల పరిశీలించారు.లోక్ అదాలత్‌లో రాజీ తర్వాత..పరకామణి లెక్కింపులో చోరీ చేసిన రవికుమార్..టీటీడీకి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను విరాళంగా ఇచ్చినట్లు గుర్తించారు. అయితే రాజీ ద్వారా నిందితుడిపై చర్యలు నిలిపివేయడమే పెద్ద వివాదం అవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి ఈ మధ్యే ప్రెస్‌మీట్ పెట్టి మరీ అప్పటి టీటీడీ పెద్దలపై అలిగేషన్స్ చేశారు. స్వామివారి సొమ్మును స్వాహా చేస్తే చర్యలు తీసుకోకుండా..ప్రైవేటుగా సెటిల్ చేయడమేంటి..అలా చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు.శ్రీవారి హుండీని దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తిని కోర్టులో నిందితుడిగా ప్రవేశపెట్టకుండానే..లోక్ అదాలత్‌లో రాజీచేయడం, అతడు చోరీ చేస్తుండగా సీసీ పుటేజీకి చిక్కడం వంటి బలమైన ఆధారాలు ఉన్నా చర్యలు తీసుకోకపోవడంపై కూటమి పెద్దలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.వంద కోట్ల వరకు శ్రీవారి హుండీ నుంచి దోచేశారని, 40 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను బినామీ పేర్లతో రాయించుకున్నారని..భూమన కరుణాకర్‌రెడ్డి టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తున్నారు కూటమి నేతలుఆ మధ్య టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి బయటపెట్టిన వీడియోతో తిరుమల వేదికగా రాజకీయం మరోసారి వేడెక్కింది. అయితే తన మీద వచ్చిన ఆరోపణలపై భూమన కరుణాకర్‌రెడ్డి కూడా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు. తాను టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పరకామణిలో దొంగతనం జరిగినట్లు నిరూపిస్తే తల నరుక్కుంటానని సవాల్ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రవికుమార్ శ్రీవారి హుండీ లెక్కింపులో దొంగతనం చేశారని భూమన అంటున్నారు.రవికుమార్ కుటుంబ సభ్యులు పాప పరిహారంగా తమ ఆస్తులను టీటీడీకి రాసిచ్చారని చెప్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే పరకామణి చోరీ జరిగిందని..రవికుమార్ అనే వ్యక్తి వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని కూటమి ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి టీటీడీకి రూ.14కోట్లు రాసిచ్చారంటే..శ్రీవారి ఖజానా నుంచి ఎంత కొట్టేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు.పైగా రవికుమార్ నుంచి అప్పుడు టీటీడీలో కీలకంగా ఉన్న నేతలు ఆస్తులు రాయించుకున్నారని కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పుడు సీఐడీ విచారణతో ఇది ఎవరికి మెడకు చుట్టుకుంటుందోనన్న టెన్షన్ మొదలైంది. ఇప్పటికే రోజుకో ఇష్యూ ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు పరకామణి ఎపిసోడ్ ఎటు దారితీయబోతోంతో..ఎవరెవరు బుక్ అవుతారో వేచి చూడాలి మరి.




# రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా రుషికొండ భవనాలు

**విశాఖపట్టణం, అక్టోబరు 16 పెన్ పవర్:** ఎన్నికలకు ముందు అదే రచ్చ. ఎన్నికలు అయిపోయి..15 నెలలు అవుతున్నా..ఆ భవనాల చుట్టే ఏపీ పాలిటిక్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఆ కట్టడాలు వైసీపీకి చేయాల్సినంత డ్యామేజ్ చేశాయి. కూటమికి కావాల్సిన ప్లస్ పాయింట్‌గా మారాయి. అయినా ఇప్పటివరకు రుషికొండ భవనాలు రెగ్యులర్ ఎపిసోడ్‌లాగా ఉండిపోతున్నాయి. ప్రతీ నెల రోజులకోసారి ఏదో విధంగా సాగరతీరంలో వైసీపీ హయాంలో కొండను తవ్వేసి కట్టిన కట్టడాల మీదే డిస్కషన్ నడుస్తోంది.ఇప్పుడు మరోసారిలైమ్‌లైట్‌లోకి వచ్చేసింది రుషికొండ ఇష్యూ. విశాఖ సాగర తీరాన వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాల రచ్చ క్లైమాక్స్‌కు చేరేలా కనిపిస్తోంది. సర్కార్ క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చలు స్టార్ట్ చేయడంతో..రుషికొండ నిర్మాణాలను దేనికి యూజ్ చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది?ప్రభుత్వమే వాడుకుంటుందా? రిసార్టులు, హోటల్స్ కోసం రెంట్‌కు ఇస్తారా? సబ్ కమిటీ సూచనలు ఎలా ఉండబోతున్నాయి? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇదంతా ఇలా ఉండగానే రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మార్చాలని గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు వంటి వాళ్లు ప్రతిపాదించడం హాట్ టాపిక్ అవుతోంది.మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి.. రుషికొండ భవనాలను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై చర్చించింది. ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ కట్టడాలతో నెలకు రూ.25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయింటనెన్స్ ఖర్చులు భరించాల్సి వస్తోందని చెబుతోంది ప్రభుత్వం. గతంలో రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు మంత్రులు. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని, ప్రజల అభిప్రాయం ప్రకారం డెసిషన్ తీసుకోవాలి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. హోటల్స్ నిర్వహణ, మానసిక వికలాంగుల చికిత్సాలయ ఏర్పాటు చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తోందట. అయితే ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ఓ నిర్ణయానికి రావాలని భావిస్తున్నారట.రుషికొండ భవనాలను విషయంలో కూటమి టార్గెట్‌గా వైసీపీ. జగన్ ఫ్యామిలీ సాగర తీరంలో సేద తీరేందుకు..అద్భుతమైన ప్యాలెస్ కట్టారని ముందు నుంచి ఆరోపిస్తూ వస్తోంది కూటమి. అందులో బాత్ టబ్‌లు, లైటింగ్ అరేంజ్‌మెంట్స్..సీ వ్యూ..అంతా జగన్ ఇష్ట ప్రకారం..అతని కుటుంబ సౌఖ్యం కోసం నిర్మించారని విమర్శిస్తున్నారు. ఈ అలిగేషన్స్‌ను తిప్పికొట్టడంతో వైసీపీ ఇప్పటికీ ఫెయిల్ అవుతూ వస్తూనే ఉంది.ఈ క్రమంలో అదే రుషికొండ భవనాలను అస్త్రంగా చేసుకుని జగన్‌ను, వైసీపీని సందర్భం దొరికినప్పుడల్లా ర్యాగింగ్ చేస్తున్నాయి కూటమి పార్టీలు. పైగా మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న ప్రతిపాదనను తెరమీదకు తెచ్చి ఇండైరెక్టుగా జగన్‌ను టార్గెట్ చేస్తోంది. వైసీపీ హయాంలో తుగ్లక్ పాలన జరిగిందని..టీడీపీ, బీజేపీ, జనసేన మొదటి నుంచి విమర్శిస్తూ వస్తున్నాయ్. కానీ ఇది రాజకీయ విమర్శగానే భావించారు జనం. కానీ ఇప్పుడు రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్‌గా మారుస్తామన్న టాక్‌తో..మళ్లీ జగన్‌ను ర్యాగింగ్ చేస్తోంది కూటమి. రుషికొండ భవనాలపై ప్రభుత్వం నిర్ణయం ఎలా ఉండబోతుందో..వైసీపీ రియాక్షన్ ఏంటో చూడాలి మరి.



# దేవినాని అవినాష్ కు కలిసి రాని కాలమేనా

**విజయవాడ, అక్టోబరు 16 పెన్ పవర్:** వైసీపీకి చెందిన యువనేత దేవినేని అవినాష్ ఈసారి నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. ఒకప్పుడు విజయవాడ రాజకీయాలను ఒక ఊపు ఊపిన దేవినేని కుటుంబం ఇప్పుడు గెలుపు కోసం పరితపించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవినేని నెహ్రూ విషయంలో అలా జరగలేదు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పదవులు అనుభవించారు. దమ్మున్న నేతగా జనంలో ముద్ర పడ్డారు. కానీ ఆయన తనయుడు దేవినేని అవినాష్ కు మాత్రం రాజకీయాలు కలిసి రావడం లేదనే అనిపిస్తుంది. ఆయన గత కొన్ని ఎన్నికల నుంచి పోటీ చేయడం ఓటమి పాలు కావడం సాధారణంగా మారింది. దేవినేని నెహ్రూ జీవించి ఉన్న సమయంలోనే 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2016 లో తన తండ్రి నెహ్రూతో కలసి దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. నాడు టిక్కెట్ దక్కకపోయినా రాష్ట్ర టీడీపీ యువత అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు నియమించారు. 2019 ఎన్నికల్లో గుడివాడ టిక్కెట్ దక్కింది. టీడీపీ నుంచి పోటీ చేసిన దేవినేని అవినాష్ నాటి ఎన్నికల్లో కొడాలి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత ఆయన అదే ఏడాది వైసీపీలో చేరారు. దేవినేని అవినాష్ ను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్ ఛార్జిగా వైసీపీ అధినేత జగన్ నియమించారు. ఆ రకంగా టిక్కెట్ దక్కుతుందని ఆయన భావించారు.పెనమలూరు నుంచి... 2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా దేవినేని అవినాష్ పేరును ప్రకటించారు.కానీ ఆ ఎన్నికల్లో దేవినేని అవినాష్ తో పాటు వైసీపీ కూడా అధికారం కోల్పోయింది. దీంతో పాటు అనేక కేసులు దేవినేని అవినాష్ పై నమోదయ్యాయి. అదే సమయంలో తూర్పు నియోజకవర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని పార్టీ అధినేత జగన్ కు చెప్పినట్లు తెలిసింది. పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు. మరి జగన్ పెనమలూరు విషయంలో దేవినేని అవినాష్ కోరికను తీరుస్తారా? లేదా? అన్నది చూడాలి.



## ముగ్గురే ఇండియన్స్.. కోహ్లీ, బుమ్రా లేరు: కమ్మిన్స్ ఆల్ టైమ్ ఇండియా, ఆస్ట్రేలియా కంబైన్డ్ జట్టు ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అక్టోబర్ 19 నుంచి టీమిండియాతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ కు దూరమయ్యాడు. ఐపీఎల్ తర్వాత వెస్టిండీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్ లో గాయపడిన ఈ ఆసీస్ కెప్టెన్ యాషెస్ ఆడడం కూడా అనుమానంగా మారింది. 2023 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ తో 2023 వన్డే వరల్డ్ కప్ ను ఆస్ట్రేలియాకు అందించిన కమ్మిన్స్ ఈ సిరీస్ లో లేకపోవడం ఆసీస్ కు మైనస్ గా మారింది.

కమ్మిన్స్ గైర్హాజరీలో వైస్ కెప్టెన్ మిచెల్ మార్ష్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్ కు ముందు కమ్మిన్స్ ఒక ఇంటర్వ్యూలో తన ఆల్ టైం ఇండియా, ఆస్ట్రేలియా కంబైన్డ్ జట్టును ప్రకటించాడు. కమ్మిన్స్ ప్రకటించిన ప్లేయింగ్ 11 లో కేవలం ముగ్గురు మాత్రమే ఇండియన్ ప్లేయర్లు మాత్రమే ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. స్టార్ స్పోర్ట్స్ కోసం జరిగిన ప్రోమో షూట్ సందర్భంగా జరిగిన ఈ ఇంటర్వ్యూలో.. ఓపెనర్లుగా టీమిండియా దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తో పాటు ఇటీవలే క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన డేవిడ్ వార్నర్ ను ఎంచుకున్నాడు. మూడో స్థానంలో ఆస్ట్రేలియా ఆల్ టైం బెస్ట్ బ్యాటర్ రికీ పాంటింగ్ ను ఎంపిక చేశాడు. నాలుగు ఐదు స్థానాల్లో ఇద్దరు ఆసీస్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చాడు. నాలుగు, ఐదు స్థానాలకు స్టీవ్ స్మిత్, వాట్సన్ లను ఎంచుకున్నాడు. ఫినిషర్ గా మైఖేల్ బెవాన్ ను వికెట్ కీపర్ బ్యాటర్ గా ఎంఎస్ ధోనిని తన జట్టులో చేర్చుకున్నాడు.

బౌలింగ్ లోనూ ఎక్కువగా ఆసీస్ బౌలర్లను ఎంపిక చేశాడు. స్పీడ్ స్టార్ బ్రెట్ లీతో పాటు ఆల్ టైం బెస్ట్ ఆస్ట్రేలియా పేసర్ గ్లెన్ మెగ్రాత్ కు ఛాన్స్ ఇచ్చాడు. టీమిండియాలో జహీర్ ఖాన్ కు ఎంపిక చేశాడు. ఏకైక స్పిన్నర్ గా షేన్ వార్న్ ను తన ప్లేయింగ్ 11లో చేర్చుకున్నాడు. వన్డేల్లో అద్భుతమైన గణాంకాలను కలిగిన విరాట్ కోహ్లీని కమ్మిన్స్ ఎంచుకోకపోవడం షాకింగ్ కు గురి చేసింది. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు రోహిత్ శర్మను కూడా పక్కనపెట్టాడు. రాహుల్ ద్రవిడ్, సౌరవ్ గంగూలీ, స్టార్క్, గిల్ క్రిస్ట్, హేడెన్ లకు సైతం కమ్మిన్స్ జట్టులో ఛాన్స్ ఇవ్వలేదు.

**కమ్మిన్స్ ఆల్ టైమ్ ఇండియా, ఆస్ట్రేలియా కంబైన్డ్ జట్టు:**
డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, స్టీవెన్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్, ఎంఎస్ ధోని, షేన్ వార్న్, బ్రెట్ లీ, జహీర్ ఖాన్, గ్లెన్ మెక్‌గ్రాత్

## రిటైర్మెంట్ వార్తలకు చెక్: రెస్ట్ లేకుండానే ప్రాక్టీస్‌లో బిజీ బిజీ.. నెట్స్‌లో చెమటోడుస్తున్న కోహ్లీ

**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ తో సిరీస్ ముగిసిన తర్వాత ఒక్క రోజు కూడా గ్యాప్ లేకుండా టీమిండియా ఆస్ట్రేలియా టూర్ కు బయలుదేరింది. బుధవారం (అక్టోబర్ 15) ఢిల్లీ ఎయిర్ పోర్ట్ నుంచి భారత జట్టు రెండు బ్యాచ్ లుగా ఆస్ట్రేలియా చేరుకుంది. ఉదయం వెళ్లిన బ్యాచ్‌లో సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి, పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ ఉన్నారు. కోచ్ గౌతమ్ గంభీర్ సహా మిగిలిన ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్?సాయంత్రం మరో బృందంగా బయల్దేరింది. ఈ నెల19న పెర్త్‌లో జరిగే తొలి వన్డేతో ఈ టూర్ మొదలవనుంది. ఆ తర్వాత అడిలైడ్, సిడ్నీలో మిగిలిన రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆస్ట్రేలియాలోకి అడుగుపెట్టిన వెంటనే స్టార్ బ్యాటర్, టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఒక్క రోజు రెస్ట్ లేకుండానే నెట్స్ లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ తీవ్రంగా శ్రమించాడు. ఫీల్డింగ్ లోనూ క్యాచ్ లు పడుతూ బిజీగా గడిపాడు. అన్నిటికి మించి కోహ్లీ స్లిమ్ లుక్ లో అదిరిపోయాడు. తన ఫిట్ నెస్, ఎనర్జీతో ఫ్యాన్స్ ను ఫిదా చేస్తున్నాడు. ఏడు నెలల తర్వాత కోహ్లీ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతుండడంతో ఈ మ్యాచ్ పై భారీ హైప్ నెలకొంది.

వన్డే సిరీస్ తర్వాత ఈనెల29 నుంచి ఐదు టీ20ల సిరీస్ కూడా జరగనుంది. టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన లెజెండ్స్ కోహ్లీ, రోహిత్ చాన్నాళ్ల తర్వాత ఇండియా జట్టు తరఫున మళ్లీ బరిలోకి దిగనుండటంతో వన్డే సిరీస్‌పై అందరిలో ఆసక్తి పెరిగింది. ఈ సిరీస్ ఇద్దరి వన్డే ఫ్యూచర్‌ను డిసైడ్ చేస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. 2027



వన్డే వరల్డ్ కప్ ఆడడమే తన లక్ష్యమని ఇప్పటికే పరోక్షంగా తన అభిప్రాయాన్ని తెలిపాడు.

**పోరాటం ఆగదు:**
ఇప్పటికే టెస్టు, టీ20 ఫార్మాట్లకు గుడ్ బై చెప్పిన కోహ్లీ వన్డేలకు కూడా వీడ్కోలు పలుకుతాడని.. ఆస్ట్రేలియా వన్డే సిరీసే కోహ్లీకి చివరిదని ప్రచారం జరుగుతోంది. కోహ్లీ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడటం డౌటేనని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో కోహ్లీ అభిమానులు గందరగోళానికి గురైతున్నారు.

ఇక తమ అభిమాన ఆటగాడిని గ్రౌండ్?లో చూడలేమా అని బాధపడుతున్నారు. ఈ క్రమంలో తన రిటైర్మెంట్ గురించి పుకార్లు షికార్లు చేస్తోన్న వేళ విరాట్ క్లోహీ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశాడు. "పోరాటం ఆపాలని ఎప్పుడైతే నిర్ణయించుకుంటామో అప్పుడే మనం ఓడిపోయినట్లు" అని ఆసక్తికర ట్వీట్ చేశాడు కోహ్లీ. ఈ ట్వీట్ చూసిన కోహ్లీ అభిమానులు సంబరపడుతున్నారు.

## మ్యాచ్‌లతో అన్ని జట్లు బిజీ బిజీ: కళకళలాడుతున్న అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని దేశాలు మ్యాచ్ లతో బిజీగా మారనున్నాయి. ఈ వారంలో శ్రీలంక తప్పితే అన్ని దేశాలు క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు మహిళల వరల్డ్ కప్ కూడా జరుగుతుంది. ఇందులో భాగంగా మొదట న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లు పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడనున్నాయి. శనివారం (అక్టోబర్ 18) ఇరు జట్ల మధ్య తొలి టీ20 ప్రారంభం కానుంది. మొత్తం మూడు టీ20 మ్యాచ్ లు జరగనున్నాయి. సోమవార (అక్టోబర్ 20) రెండో టీ20.. గురువారం (అక్టోబర్ 23) వరుసగా రెండు, మూడు టీ20 మ్యాచ్ లు జరుగుతాయి. శనివారం (అక్టోబర్ 18) బంగ్లాదేశ్, వెస్టిండీస్ సిరీస్ ప్రారంభం కానుంది. మూడు వన్డే మ్యాచ్ ల కోసం వెస్టిండీస్ బంగ్లాదేశ్ లో పర్యటిస్తుంది. శనివారం తొలి వన్డే.. మంగళవారం (అక్టోబర్ 21), గురువారం (అక్టోబర్ 23) వరుసగా రెండు, మూడు వన్డే మ్యాచ్ లు జరుగుతాయి. అక్టోబర్ 27, 29, 31 వరుసగా మూడు టీ20 మ్యాచ్ లు జరుగుతాయి. పాకిస్థాన్, సౌతాఫ్రికా జట్ల మధ్య రెండు టెస్ట్ సోమవారం (అక్టోబర్ 20) నుంచి ప్రారంభమవుతుంది. అక్టోబర్ 28, 31 నవంబర్ 1 న వరుసగా మూడు టీ20 మ్యాచ్ ల సిరీస్ జరుగుతుంది. జింబాబ్వే, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య ఏకైక టెస్ట్ అక్టోబర్ 20 నుంచి ప్రారంభం కానుంది.

**అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియా, ఇండియా సిరీస్:**
2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మెల్‌బోర్న్, హోబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ లలో వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది.

## నాగ్ 100వ రాజకీయాలు.. అదిరిపోయేలా డబుల్ ట్విస్ట్!







కింగ్ అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ సినిమాను ఇటీవలే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. 'కూలీ', 'కుబేర' వంటి చిత్రాల్లో నెవ్వర్ బిఫోర్ పాత్రలతో ప్రయోగాలు చేసిన నాగ్, తన మైల్ స్టోన్ మూవీ కోసం ఒక పవర్ ఫుల్ సబ్జెక్ట్‌ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించి రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తూ అక్కినేని అభిమానుల్లో అంచనాలను పెంచుతోంది.

లేటెస్ట్ గా జానర్, నాగ్ క్యారెక్టర్, కీలకమైన నటీనటుల ఎంపికపై ఒక క్రేజీ బజ్ ఇండస్ట్రీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం, నాగార్జున 100వ చిత్రం ఒక హై వోల్టేజ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కనుంది. రాజకీయ నేపథ్యం అనగానే ప్రేక్షకుల్లో ఒక రకమైన ఆసక్తి నెలకొంటుంది. దానికి తోడు, ఈ చిత్రంలో నాగార్జున ఏకంగా ద్విపాత్రాభినయం చేయబోతున్నారని టాక్.ఒకే సినిమాలో రెండు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో కింగ్‌ను చూడటం అభిమానులకు కనుల పండుగే. కెరీర్లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించిన నాగ్, తన వందో చిత్రంలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో డ్యూయల్ రోల్ చేస్తున్నారనే వార్త సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ పాత్రలు ఎలా ఉండబోతున్నాయి, వాటి మధ్య ఉన్న సంబంధం ఏంటి అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంది.ఈ సినిమాలో మరో ముఖ్యమైన పాయింట్ ముఖ్యమంత్రి పాత్ర అని తెలుస్తోంది. కథలో అత్యంత కీలకంగా ఉండే ఈ పవర్‌ఫుల్ సీఎం పాత్ర కోసం మేకర్స్ ఒక స్టార్ హీరోయిన్‌ను సంప్రదిస్తున్నారని తెలుస్తోంది. ఆ పాత్రకు ఎవరు ఎంపికవుతారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా, ఈ సినిమాలో మరో కీలక పాత్ర కోసం నాగార్జున ఎవర్ గ్రీన్ పెయిర్, టబును కూడా తీసుకుంటున్నారని గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఆమెనే సీఎం రోల్ కోసం సెలెక్ట్ చేశారా అనేది తెలియాల్సి ఉంది.దాదాపు 27 ఏళ్ల తర్వాత 'నిన్నే పెళ్లాడతా' కాంబో మళ్లీ తెరపైకి వస్తే, సినిమాకు అదనపు ఆకర్షణ వచ్చినట్లే. ఒకవేళ సీఎం పాత్రలో ఒక స్టార్ హీరోయిన్, మరో ముఖ్య పాత్రలో టబు ఇద్దరూ నటిస్తే, ఈ సినిమా స్టార్ కాస్టింగ్ పరంగా నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. 'లాటరీ కింగ్' అనే టైటిల్ ప్రచారంలో ఉన్నప్పటికీ, పొలిటికల్ డ్రామా కావడంతో టైటిల్‌పై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఏదేమైనా, నాగార్జున 100వ చిత్రాన్ని నిర్మాతలు భారీ బడ్జెట్‌తో, ఏమాత్రం రాజీ పడకుండా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నట్లు టాక్. పొలిటికల్ థ్రిల్లర్, డ్యూయల్ రోల్, స్టార్ హీరోయిన్ల కలయికతో ఈ సినిమా నాగార్జున కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలిచే అవకాశం ఉంది. మరి ఈ వార్తలపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com